


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## బహ్రెయిన్‌లో తెలుగువాళ్లు క్షేమం

- వివరాలు 4 లో..

# అమరావతికి ఎన్‌జేఏ



విజయవాడలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నేతృత్వంలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సుకు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం చంద్రబాబు.

- జాతీయస్థాయి అకాడమీ ఏర్పాటుకు సహకరించండి
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు ముఖ్యమంత్రి ప్రతిపాదన
- దేశంలోనే బెస్ట్ మోడల్‌గా రాజధానిలో జస్టిస్ సిటీ నిర్మాణం
- మధ్యవర్తిత్వంతోనే సత్వర న్యాయం... కేసుల పరిష్కారం
- రాష్ట్రస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

2



భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం టీటీడీ చైర్మన్, ఈవోలు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

4

## 'మధ్యవర్తిత్వం' పెరగాలి!

### న్యాయ వ్యవస్థలో ఈ ప్రక్రియ కీలకం: జస్టిస్ సూర్యకాంత్

న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారమవుతాయన్నారు. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదని, కుటుంబ తగాదాలవల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయని చెప్పారు.



2



## న్యాయవ్యవస్థలో గొప్ప ముందడుగు!

2

ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ శంకుస్థాపన

న్యాయమూర్తుల అతిథి గృహాలకు భూమిపూజ



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త సీఎస్ సాయిప్రసాద్. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఎస్‌కు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రికి ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ సైతం సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.



## అంగన్వాడీలకు కూటమి అండ

- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ఆర్థిక భద్రతకు చర్యలు: డోలా

వేతనాలు పెంచింది టీడీపీనే: కొలుసు

ప్రతి హామీ నెరవేరుస్తాం: ఫరూక్

గ్రాట్యుటీలు పరిష్కరించాం: అనిత

త్వరలోనే వేతన పెంపు: జనార్దన్‌రెడ్డి

లోపలి పేజీలలో

# ఆదుకున్న ప్రభుత్వం

- వేట్లపాలెం బాధిత కుటుంబాలకు సాయం
- ఇళ్ల వద్దే రూ.20 లక్షల చెక్కుల అందచేత
- స్వయంగా వెళ్లిన మంత్రుల బృందం
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- జీజీహెచ్‌లో క్షతగాత్రులకు పరామర్శ



బాధిత కుటుంబాలకు చెక్కులు అందచేస్తున్న మంత్రుల బృందం

6



## నిబంధనలు మరింత కఠినతరం చేస్తాం

7




9

## ఆర్థిక వ్యవస్థలో కొత్త రికార్డ్

### జీఎస్టీ వసూళ్లలో మరో మైలురాయి... ఫిబ్రవరిలో 5.45 శాతం వృద్ధి

జీఎస్టీ వసూలులో ఏపీ కొత్త మైలురాయి చేరుకుంది. 2026 ఫిబ్రవరిలో నికర జీఎస్టీ వసూలు రూ.3,061 కోట్లకు చేరి.. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి నమోదైన అత్యధిక వసూలుగా రికార్డు సృష్టించింది. గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే ఇది 5.45శాతం వృద్ధిని సూచిస్తోంది.

# 'మధ్యవర్తిత్వం' పెరగాలి!

## - న్యాయ వ్యవస్థలో ఈ ప్రక్రియ కీలకం: జస్టిస్ సూర్యకాంత్



అమరావతి (చైతన్య రథం): న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారమవుతాయన్నారు. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదని, కుటుంబ తగాదాలవల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు'కు ఆయన హాజరయ్యారు. మధ్యవర్తిత్వం వల్ల న్యాయం జరుగుతుందని ఇరుపక్షాలకు నమ్మకం ఉండాలి. న్యాయవ్యవస్థపై ఎంతో నమ్మకంతోనే ప్రజలు కోర్టులకు వస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులు కూడా మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. మధ్యవర్తిత్వం ఇవాళ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. దీనివల్ల కలిగే ప్రయోజనాలను అనేక దేశాల్లో చూశాను. మలేషియాలోని లీగల్ బార్ కీలకంగా వ్యవహరిస్తోంది. మనదేశంలో ప్రతిస్థాయిలోనూ మధ్యవర్తిత్వం రావాలి" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

# అమరావతికి ఎన్‌జేఏ

- జాతీయస్థాయి అకాడమీ ఏర్పాటుకు సహకరించండి
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు ముఖ్యమంత్రి ప్రతిపాదన
- దేశంలోనే బెస్ట్ మోడల్‌గా రాజధానిలో జస్టిస్ సిటీ నిర్మాణం
- మధ్యవర్తిత్వంతోనే సత్వర న్యాయం... కేసుల పరిష్కారం
- రాష్ట్రస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం




విజయవాడ (చైతన్య రథం): అమరావతిలో నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నేతృత్వంలో ఆదివారం విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. సదస్సుకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు సీఎం చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాజధాని నిర్మాణంలో జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. జ్యుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియావంటి వాటిని ఇంటిగ్రేట్ చేస్తూ బెస్ట్ జ్యుడిషియల్ సిటీని నిర్మిస్తాం. వీటికి అవసరమైన భూములు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ఈ అకాడమీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి పూర్తి సహకారం అందిస్తాం. అమరావతిలోని జస్టిస్ సిటీని దేశంలోనే బెస్ట్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. దీనికి సీజేఐ సహకారం కావాలి. గ్రామాల్లో మధ్యవర్తిత్వం ద్వారా చాలా సమస్యలను పరిష్కరించేవారు. మా తండ్రి కూడా పెద్దరికం వహించి గ్రామంలో సమస్యలను పరిష్కరించారు. మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ.10 వేలు ఇస్తాం. కేసులు పరిష్కారంకాకున్నా రూ.3 వేలు ఇస్తాం. కేసులు పరిష్కారమై సత్వర న్యాయం అందితే, త్వరితగతిన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ క్రమంలో మధ్యవర్తిత్వంతో పరిష్కారమైన కేసులకు రూ.10 వేలు ఇవ్వడం పెద్ద కష్టం కాదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. ల్యాండ్ పూలింగ్ ద్వారా 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా రాజధానికి భూములు ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా, పర్యావరణహితంగా, ఆర్థికంగా బలమైన రాజధాని ఉండేలా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. వికసిత్ భారత్ -2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్లు తదితరులు హాజరయ్యారు.

# న్యాయవ్యవస్థలో గొప్ప అడుగు!

- ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ శంకుస్థాపన
- న్యాయమూర్తుల అతిథిగృహాలకు భూమిపూజ
- నివాస గృహ సముదాయాన్ని ప్రారంభించిన సీజేఐ
- హాజరైన ముఖ్యమంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



మంగళగిరి (చైతన్య రథం): అమరావతి వేదికగా న్యాయ వ్యవస్థలో మరో కీలక అడుగు పడింది. పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. రూ.165 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమీ నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. మొత్తం 2.05 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకాడమీ నిర్మాణం చేపడుతున్నారు. ఒకేసారి 120మంది ట్రైనీ జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా రూపకల్పన చేశారు. 500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆడిటోరియం, జీ ప్లస్ 8 అంతస్తులతో భారీ హాస్టల్ బ్లాక్ నిర్మించనున్నారు. మరోవైపు అమరావతిలో హైకోర్టు జడ్జిల అతిథిగృహానికి సీజేఐ శంకుస్థాపన చేశారు. రూ.69.4 కోట్ల వ్యయంతో 50 వేల చదరపు అడుగుల్లో నిర్మాణం చేపట్టనున్నారు.

**జడ్జీల నివాస గృహ సముదాయాన్ని ప్రారంభించిన సీజేఐ**

అమరావతిలో నిర్మించిన హైకోర్టు న్యాయమూర్తుల నివాస గృహాల సముదాయాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదివారం ప్రారంభించారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రూ.210 కోట్ల వ్యయంతో 33.2 ఎకరాల విస్తీర్ణంలో 36మంది హైకోర్టు న్యాయమూర్తుల కోసం ఆధునిక సౌకర్యాలతో నివాస గృహాలను నిర్మించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 13 బంగాళాలను నిర్మించేందుకు తగిన స్థలాన్ని కేటాయించారు. ప్రతి నివాస గృహాన్ని 7,841 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ వన్ నమూనాలో నిర్మించారు. న్యాయమూర్తుల అవసరాలకు అనుగుణంగా ఆఫీసు గది, వెయిటింగ్ హాల్ తదితర వసతులతో గృహాలను సమగ్రంగా రూపొందించారు. బీఎస్ఆర్ ఇన్ఫ్రాటెక్ సంస్థ నిర్మాణ బాధ్యతలను నిర్వర్తించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నివాస సముదాయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆవిష్కరించారు. అనంతరం జడ్జిల బంగ్లాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఎస్.వి.ఎస్. భట్టి, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్యామలరావు, సురేష్‌కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్.పి. వకుల్ జిందాల్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఇతర న్యాయమూర్తులతో కలిసి ఒక నివాస గృహాన్ని సందర్శించారు.

చైతన్యరథం







# సీజేఐకి గవర్నర్ విందు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా తేనీటి విందు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పమిడిఘంటం నరసింహ, జస్టిస్ పి.కె.మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ హాజరయ్యారు.

**సీజేఐకి సీఎం ఘన వీడ్కోలు**

ఇదిలావుంటే, రాష్ట్ర పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయములో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన వీడ్కోలు పలికారు. ఢిల్లీకి పయనమయ్యేందుకు ఆదివారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాదర వీడ్కోలు పలికారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి శ్యామలరావు, రాష్ట్ర హైకోర్టు పలువురు న్యాయమూర్తులతో పాటు కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి, టెర్మినల్ ఇన్చార్జి అంకిత్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, విమానాశ్రయం సిఎస్‌ఓ కె ధర్మేంద్ర తదితరులు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## న్యాయమైన తీర్పులతోనే

# న్యాయవ్యవస్థపై నమ్మకం








- **బార్, బెంచిలు ప్రత్యర్థులు కారు, న్యాయానికి రెండు చేతులు**
- **వాదనలు బాగుంటేనే.. స్పష్టమైన తీర్పులు వస్తాయి**
- **సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిభాషణ**
- **తిరుపతిలో 16 కోర్టు భవనాల సముదాయానికి శంకుస్థాపన**

తిరుపతి (చైతన్య రథం): కోర్టుల్లో వాదనలు సరిగ్గా ఉన్నప్పుడే జడ్జీలనుంచి నాణ్యమైన తీర్పులు వస్తాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. అలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం దామినేడు వద్ద సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తులతో కలసి 16 కోర్టు భవనాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ న్యాయం అందించేందుకు నిర్దేశిత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. కోర్టు నూతన భవనంలో న్యాయవాదులకు మంచి సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ సెంటర్ ఉండాలని సూచించారు. కోర్టు సముదాయాలు ఆసుపత్రుల్లా పనిచేయాలని ఎప్పటి నుంచో చెబుతున్నాని, ఆసుపత్రికి వెళ్లిన రోగికి మొదట ప్రాథమిక చికిత్స అందించినట్టే.. కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తికీ భద్రత, న్యాయం లభిస్తుందనే నమ్మకం కలగాలన్నారు. ఈ బాధ్యత బార్, బెంచ్ రెండింటిపై సమానంగా ఉందన్నారు. కొత్త న్యాయస్థాన సముదాయం "న్యాయ దేవాలయం"గా మారాలని ఆకాక్షిస్తున్నానని అంటూ.. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తి న్యాయం పొందిన ఆనందంతో వెళ్లాలన్నారు. తిరుపతి బార్‌కు ఉన్న మేధస్సు, చారిత్రాత్మక వారసత్వం, మేధో సంపత్తితో మరింత వికసించాలని ఆకాంక్షించారు. న్యాయ వ్యవస్థలో బార్ అసోసియేషన్ ఒక అవిభాజ్య భాగమని, న్యాయం అందించడం కేవలం బెంచ్ బాధ్యత మాత్రమేననే భావన అపోహన్నారు. బార్, బెంచ్ ప్రత్యర్థులు కావని, ఒకే సంస్థకు చెందిన రెండు చేతులన్నారు. బలమైన బార్ అసోసియేషన్ మంచి వాదనలను అందిస్తుందని, మంచి వాదన న్యాయమూర్తులను మరింత లోతుగా ఆలోచించడానికి, జాగ్రత్తగా విశ్లేషించడానికి, స్పష్టంగా తీర్పులు రాయడానికి ప్రేరేపిస్తుందన్నారు. బార్ అసోసియేషన్ అందించే సహకారం ఎంత నాణ్యమైనదైతే, న్యాయమూర్తి పనితీరు కూడా అంతే మెరుగ్గా ప్రతిఫలిస్తుందన్నారు. మీరు ఎంత బాగా వాదిస్తే, తీర్పుల నాణ్యత అంత మెరుగ్గా ఉంటుందన్నారు. మంచి కారణాలతో ఇచ్చిన తీర్పులు ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని పెంచుతాయని, త్వరలో నిర్మాణం పూర్తి చేసుకోనున్న కొత్త కోర్టు సముదాయం న్యాయవాదులకు తగిన పని వాతావరణాన్ని కల్పిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ ఆకాంక్షించారు. కోర్టు భవన నిర్మాణం పూర్తై అన్నీ అమరిన తరువాతే అసలు సవాళ్లు ప్రారంభమవుతాయన్నారు. అందుబాటులో ఉండే ఖర్చుతో న్యాయాన్ని ప్రజలకు చేరవేయడం ఒకటైతే.. నిర్దుష్ట కాలపట్టికతో ముందుగా ఊహించగలిగే విధంగా న్యాయ నిర్ణయ వ్యవస్థను అమలు చేయడం రెండో సవాలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వందేళ్ల భవిష్యత్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని న్యాయ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశం అభివృద్ధి చెందుతోందని, జనాభా పెరుగుతోందని, పట్టణీకరణ వేగంగా జరుగుతోందని, భవిష్యత్తులో న్యాయ మౌలిక సదుపాయాల కోసం పెద్ద భూభాగాలు లభించడం కష్టతరం కానున్న నేపథ్యంలో దూరదృష్టితో ఆలోచించి భూమిని కేటాయించిన ఏపీని ప్రభుత్వాన్ని అభినందించారు. కోర్టు సముదాయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవన సముదాయం సమయానికి పూర్తవుతుందని నాకు పూర్తి విశ్వాసం ఉందని, మళ్లీ తాను వెంకటేశ్వర స్వామి దర్శించడానికి వచ్చినప్పుడు, ఈ న్యాయ సముదాయం విజయవంతంగా పనిచేస్తుండడం చూసి గర్వపడతానన్నారు. ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ గతంలో చాలా కోర్టుల్లో జడ్జీల ఛాంబర్లు సరిగా ఉండేవి కాదన్నారు. గతంలో కశ్మీర్ వరదలు వచ్చినప్పుడు హైకోర్టు భవనం పూర్తిగా మునిగిపోయిందని, టెంట్లకింద కోర్టు కార్యకలాపాలు నిర్వహించామని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగేలా సిబ్బంది వ్యవహరించాలని హైకోర్టు సీజే పేర్కొన్నారు.

జస్టిస్ జెకె మహేశ్వరి మాట్లాడుతూ తిరుమల కొండ కేవలం ఆధ్యాత్మికతకే కాదు, ధర్మానికి ప్రతీకగా అభివర్ణించారు. న్యాయ సంప్రదాయంలో కోర్టును "న్యాయ దేవాలయం"గా పేర్కొంటామని, తిరుపతిలో దేవాలయం, న్యాయస్థానంమధ్య ఉన్న భావన మరింత దగ్గరగా అనిపిస్తుందన్నారు. రెండింటి పునాది సత్యాన్వేషణ, సమాజంలో సమతుల్యతను పునరుద్ధరించడమేనన్నారు. కోర్టు గొప్పదనం దాని నిర్మాణంలో కాదని, దాని లోపల జరిగే న్యాయ ప్రక్రియ నిష్పక్షపాత తీర్పులలో ఉంటుందన్నారు. న్యాయం అధికారానికి సాధనంగా కాకుండా సమానత్వానికి రక్షకుడిగా ఉండాలన్నారు. అభివృద్ధితోపాటు బలమైన సంస్థాగత వ్యవస్థ అవసరమని, కోర్టు బలహీనులకు చివరి ఆశ్రయం, హక్కులను రక్షించుకోవాలనుకునేవారికి మొదటి ఆశ్రయం కావాలన్నారు.

తిరుపతికి సమీపంలో సుమారు 14.49 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా కోర్టు నూతన న్యాయ సముదాయం నిర్మితమవుతోంది. మొత్తం 2,40,904 చదరపు అడుగుల నిర్మాణంలో కేవలం 9శాతం మాత్రమే భవన నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. 57శాతం భవిష్యత్ విస్తరణకు కేటాయించారు. 16.6 శాతం పార్కింగ్ సదుపాయాలకు కేటాయించారు. నిర్మాణ శైలి తిరుపతి గోపురం స్ఫూర్తితో రూపొందించబడింది. న్యాయ శాఖ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 16 కోర్టు హాళ్లు, మెడికల్ రూమ్‌వంటి సౌకర్యాలు, భవనం గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఐదు అంతస్తులతో నిర్మించనున్నారు. దేశంలో మొదటిసారిగా కోర్టు సముదాయంలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల రాకపోకలను సులభతరం చేస్తున్నారు. కేంద్ర ప్రాంగణం చుట్టూ కోర్టు హాళ్లు ఏర్పాటు చేయడం ద్వారా సహజ కాంతి, గాలి ప్రసరణకు ప్రాధాన్యత ఇచ్చారు. ఐదవ అంతస్తులో గ్రంథాలయం, ఆడిటోరియం, సమావేశ మందిరాలు ఏర్పాటు కానున్నాయి. ఈ వివరాలను వీడియో ద్వారా సభలో ప్రదర్శించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్య, తిరుపతి జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.గజేంద్ర తదితరులు మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డొనాది రమేష్, జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ టిసిడి శేఖర్, డిఐజీ షిమోజి బాయ్, అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, అధికారులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రినిసిపల్ జడ్జి అరుణ సారిక ధన్యవాదాలు తెలిపారు. అందరినీ శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి శ్రీవారి ప్రతిమలను బహూకరించిన సత్కరించారు.





# శ్రీవారిని దర్శించుకున్న సీజేఐ సూర్యకాంత్

తిరుమల (చైతన్య రథం): భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తుల బృందంతో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

ముందుగా మహాద్వారంవద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరి ఆలయ అర్చకులతో కలిసి మేళతాళాల నడుమ, వేద మంత్రోచ్ఛారణతో సాంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించి శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం టీటీడీ చైర్మన్, ఈవోలు స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో తెలుగువారి భద్రతపై ఆరా

- యోగక్షేమాలు తెలుసుకున్న స్పీకర్ అయ్యన్న
- ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడి



అమరావతి: బహ్రెయిన్‌లోని అమెరికన్ నావల్ బేస్‌పై ఇరాన్ దాడులు చేస్తున్న తరుణంలో అక్కడ ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఏపీకి చెందిన సుమారు 50 వేల మంది వరకు అక్కడ వివిధ ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. బహ్రెయిన్ లోని ప్రవాస తెలుగువారి యోగక్షేమాలని అయ్యన్నపాత్రుడు అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేప థ్యంలో బహ్రెయిన్‌లో నివసిస్తున్న ప్రవాస తెలుగువారి భద్రతపై ఆరా తీశారు. ముఖ్యంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన వారు అనేకమంది ఉపాధి నిమిత్తం బహ్రెయిన్‌లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల మధ్య నాతవరానికి చెందిన ఎన్నారై శెట్టి సతీశ్‌కు ఆదివారం స్వయంగా ఫోన్ చేసి, అక్కడి తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బహ్రెయిన్‌లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని దిశానిర్దేశం చేశారు.

**తక్షణ సహాయక చర్యలు చేపడతాం..**

ఎలాంటి ఆపద వచ్చినా ఏపీఎన్ఆర్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. అవసరమైతే అక్కడి తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకు రావడానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపడతామని మాటిచ్చారు. ఈ కష్టకాలంలో తమ బాగోగులు తెలుసుకుని, అండగా నిలుస్తూ తమలో మనోధైర్యాన్ని నింపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఎన్నారైలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గల్ఫ్ దేశాల్లో ఏపీ వాసుల్లో ఆందోళన వద్దు



- భారత్ ఎంబసీలకు అందుబాటులో ఉండాలి
- అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలి
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి(చైతన్యరథం): ఇరాన్– ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్ఆర్ఐ సాధి కారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కొండపల్లి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయా దేశాల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు సహా ఇతర రాష్ట్ర పౌరులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ సంయమనం పాటించాలని, త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయని మంత్రి తెలిపారు. ఇండియన్ ఎంబసీలో ఆయా దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులందరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, మీడియా ద్వారా సరైన సమాచా రం తెలుసుకుని, ఎప్పటికప్పుడు ఇండియన్ ఎంబసీలకు అందు బాటులో ఉండాలని సూచించారు. గగనతలంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల కారణంగా విమానాల రవాణా ఆలస్యం అవుతోందని, త్వరలోనే విమానయాన సేవలు పునరుద్ధరిస్తామని మంత్రి ఆశా భావం వ్యక్తం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు, ఉద్రిక్త పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇస్తున్న ఆదేశాలు, సూచనల మేరకు ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. ప్రభావిత దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులందరినీ కాపాడేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో ఏపీ ఎన్నార్టీ హెల్ప్‌లైన్ నెంబర్లు 918500027678, 910863 2340678 నెంబర్లకు కాల్ చేయాలని, మరింత సమాచారం కోసం https://apnrts.ap.gov.in/ వెబ్ సైట్‌ను సం ప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధమైన తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా స్థానిక అధికారులు, అధికారిక మీడియా ప్రకటనల సమాచారం మాత్రమే ఫాలో కావాలని కోరారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో
# నేటి నుంచి ప్రజావేదిక షెడ్యూల్

మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశానుసారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రతిరోజు ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతోంది. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో సంబంధిత ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరుగుతున్నందున ఆ రోజు అర్జీల స్వీకరణ ఉండదు.



**నేటి నుంచి ప్రజావేదికలో పాల్గొనే నాయకులు**

- 02/03/2026 – మంత్రి కొల్లు రవీంద్ర, LID-CAP చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు
- 04/03/2026 – మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, APTPC చైర్మన్ వజ్జా బాబురావు
- 05/03/2026 – మంత్రి గుమ్మడి సంధ్యారాణి గారు, ఏపీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్, ఏపీ కొప్పుల, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్
- 07/03/2026 – మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారురాజు
- 09/03/2026 – మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగాల రాజశేఖర్‌బాబు
- 10/03/2023 – మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు

# టీడీపీ ప్రభుత్వంలోనే అంగన్వాడీలకు గౌరవం

**వారి ఆర్థిక భద్రత, సంక్షేమానికి చర్యలు - మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన లోనే అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవం, ఆర్థిక భద్రత పెరిగిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. చరిత్రలో తొలిసారి రెండుసార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే. అంగన్వాడీ టీచర్లపై పనిభారాన్ని తగ్గించేలా యాప్‌లను కుదించాం..5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేశాం. సేవల్లో వేగం కోసం రూ.75 కోట్లతో అంగన్వాడీలకు స్మార్ట్‌ఫోన్లు సైతం పంపిణీ చేశాం. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



అమరావతిలో ఏపీ జ్యుడిషియల్ అకాడమీ, హైకోర్టు అతిథిగృహం శంకుస్థాపన, న్యాయమూర్తుల నివాస సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు.

























# వేట్లపాలెం మృతుల కుటుంబాలకు సాయం

- బాధితుల ఇళ్ల వద్దే రూ.20 లక్షల చెక్కులు
- స్వయంగా అందజేసిన మంత్రుల బృందం
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- జీజీహెచ్‌లో క్షతగాత్రులకు పరామర్శ

కాకినాడ(చైతన్యరథం): వేట్లపాలెం బాణాసంచా పేలుడు దుర్ఘ టనలో మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.20 లక్షల చొప్పున బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ, కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, అమలాపురం ఎంపీ జి.హరీష్ మాధుర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ మాధవ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేట్లపాలెం గ్రామానికి చెందిన మృతు లు నూకల దేవి, తుంపాల లోవరాజు, సాధనాల సత్యవేణి, గొడత నాని, వల్లూరి రవి, సుకుమల్ల రాఘవ ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. ముందుగా బాణాసంచా పేలుడు సంఘటన స్థలాన్ని సందర్శించి దుర్ఘటనకు దారితీసిన కారణాలను పరిశీలించారు. పేలుడు దుర్ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టడంతో పాటు ఇటువంటి సంఘ టనలు పునరావృతం కాకుండా మరింత నిశితమైన భద్రత, పర్య వేక్షణ వ్యవస్థలను అమలు చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంత్రి సుభాష్ కాకినాడ జీజీహెచ్‌కి వెళ్లి గాయ పడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బింధుమాధవ్ పాల్గొన్నారు.





**కందుల దుర్గేష్ పరామర్శ..చెక్కుల పంపిణీ**

మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం కాకినాడ జిల్లా సామర్ల కోట మండలంలో పర్యటించారు. వేట్లపాలెం గ్రామంలోని బాణా సంచా తయారీ కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పో యిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీని వాస్, కాకినాడ జనసేన పార్టీ ఇన్‌చార్జి, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబులతో కలిసి అందజేశారు. మరణించిన సామర్ల కోటకు చెందిన దర్శిపాటి నాని(38), ఏడిద సంపత్ కుమార్ (25), జి.మేడపాడు గ్రామానికి చెందిన గంపల మంగ(43), గంపల నాగరాజు(45), గూడపర్తికి చెందిన మందపల్లి చిన్ని(44), గొడత మహేష్(41), గొడత వీరవెంకట రమణ(48), కడింపల్లి ధనరాజు(55), పెదబ్రహ్మదేవంకి చెందిన మకర రాఘవమ్మ (55) కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. మంత్రి దుర్గేష్ పరామర్శించి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్న భరోసా కల్పించారు.

**అంత్యక్రియలకు ప్రభుత్వం సహకారం**

వేట్లపాలెం ప్రాంతంలో జరిగిన దురదృష్టకర ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించేందుకు మహా ప్రస్థా నం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో సంబం ధిత అధికారులు సమన్వయం చేసుకుని మృతదేహాలను గౌరవ ప్రదంగా స్వగ్రామాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. అంత్యక్రి యలు నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ ొగా నిలవడం మానవత్వానికి నిదర్శనం.

## వన్‌మెన్ కమిషన్ వస్తుందనే వైసీపీ డ్రామా

- కుంభకోణాల్లో ఇరుక్కుని దుష్ప్రచారం
- జగన్ సతీసమేతంగా తిరుమలకు రాలేదే..
- నేను ప్రశ్నించినందుకే బురదచల్లే ప్రయత్నం
- భూమన దొంగ అని ప్రపంచమంతా తెలుసు
- సుబ్బారెడ్డి, ఆయన ఆటలు ఇక సాగవు
- పాత ఫొటోలు, వీడియో మార్ఫింగ్ చేస్తున్నారు
- తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని వదిలిపెట్టను
- టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు



తిరుపతి (చైతన్యరథం): సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచా రం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. ఆదివారం మీడియా సమావే శంలో వైసీపీ సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని ఖండించారు. నన్ను రాజీనామా చేయాలని భూమన అంటున్నాడు.. రాజీనామా చేయమనడానికి ఆయనెవరు? ఆయన దుర్మార్గాలన్నీ నాకు తెలు సు. వారు ప్రచారం చేస్తున్న వీడియోల్లో అశ్లీలం ఏముంది? వాళ్ల ఫ్యామిలీతో మాకు 30 ఏళ్లుగా పరిచయాలు ఉన్నాయి. వాళ్లు మా ఇంటికి వస్తారు..మేము వాళ్ల ఇంటికి వెళతాం. కొన్ని చోట్ల మార్ఫింగ్ చేసి ఏదో చూపించాలని ప్రయత్నం చేశారు. సన్నాసు లకు సరిగ్గా ఎడిటింగ్ కూడా చేయటం రాలేదు. వీడియోలో కాకుండా చూపించిన ఆ ఫొటోలు ఎప్పుడో 20 ఏళ్ల నాటివి.. అందులో అశ్లీలం ఎక్కడ ఉంది? అన్నీ మిక్స్ చేసి ఫేక్ చేశారు. ఫ్యామిలీ ఫ్రెండ్స్ కలవరా? ఆ ఫొటోలు, వీడియోలు తెచ్చి మిక్స్ చేశారు..మీ ఇళ్లకు ఫ్రెండ్స్ రారా? మీరు వెళ్లరా? అందులో వల్గారిటీ ఏముంది? అని ప్రశ్నించారు. జగన్ సతీ సమేతంగా తిరుమలకు ఎందుకు రాలేదని ప్రశ్నించా.. హిందూ ధర్మ ప్రకారం ప్రశ్నించినందుకే నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సుబ్బారెడ్డికి, భూమన మద్రాస్ వెళ్లి మీరు ఏం చేశారో నాకు తెలుసు..అవన్నీ బయట పెట్టమంటారా.. నాపై దుష్ప్రచారం చేసిన వారిపై లీగల్‌గా పోరాడతా..డైవర్షన్ రాజకీ యాలు వారికి అలవాటే..వారి బెదిరింపులకు భయపడేది లేదని హితవుపలికారు. తిరుమలను ప్రక్షాళన చేయాలనే టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నా. వన్‌మెన్ కమిషన్‌ను డైవర్ట్ చేసేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. తన జోలికి వస్తే భూమన తోలు తీస్తానని హెచ్చరించారు. వారి ఆటలు సాగవని హెచ్చరించారు.

## వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

- అంగన్వాడీలకు కూటమి అండగా ఉంటుంది
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక(చైతన్యరథం): సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు సోమవారం చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పందించారు. ఈ మేరకు పాత గాజువాక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలకు ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తుచేశారు. వారి డిమాండ్లను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని తెలిపారు. వైసీపీ నాయకుల మాయ మాటల ఉచ్చులో పడొద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగ న్వాడీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేప డుతున్న తరుణంలో ఇలా ఉద్యమం చేపట్టడం భావ్యం కాదన్నా రు. గత వైకాపా పాలనలో గాడితప్పిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దు తున్న కూటమి ప్రభుత్వంపై విపక్షాలు విషం చిమ్ముతూ ఉద్యమాలకు ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. అంగన్వాడీ కేం ద్రాలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కూటమిదేనన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలని అంగన్వాడీలకు విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో శనివారం కాకినాడలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రమాద వార్త తెలియగానే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు స్పందించి వెంటనే అక్కడకు వెళ్లారని ఇది నిజమైన ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమ న్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, విల్లా రామ్మోహన్ కుమార్, బలగా బాలునాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు

## బండేపల్లి భూములపై ఆరోపణలు నిరాధారం

**ప్రజాప్రయోజనాల కోసమే చర్యలు: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం): బండేపల్లి గ్రామంలోని సర్వే నెం.434 భూముల విషయంలో జరుగుతున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వేదాయపాళెంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిని 'నుడా'కు అప్పగించే ప్రక్రియను స్కామ్‌గా చిత్రీకరించడం దురుద్దేశపూరితమన్నారు. 'సర్వే నెం.434లోని భూములు 1971 నుంచే వివాదాస్పదంగా ఉన్నాయి. 39 ఎకరాలకు సంబంధించిన అక్రమ లావాదేవీలను 2011లో అప్పటి జాయింట్ కలెక్టర్ రద్దు చేశారు. 2018లో టీడీపీ ప్రభుత్వ కాలంలో అప్పటి కలెక్టర్ ముత్యాలరాజు కూడా ఆ భూములు ప్రభుత్వానివేనని నిర్ధారించి క్లియరెన్స్ దరఖాస్తులను తిరస్కరించారు' అని తెలిపారు.



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూములను ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలనే ఉద్దేశంతో 'నుడా'కు లేదా ఏపీఐఐసీకి అప్పగించే ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. 2025 మే 21న తహసీల్దార్ సుబ్బయ్య 32 ఎకరాల భూమిని 'నుడా'కు అప్పగించేందుకు లభ్యమని నివేదిక పంపినట్టు వెల్లడించారు. జూలైలో తదుపరి తహసీల్దార్ పాత రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఉన్నతాధికారులకు లేఖ రాసినట్టు తెలిపారు. 2025 ఆగస్టు 29న అప్పటి కలెక్టర్ ఆనంద్... గూడూరు సబ్ రిజిస్ట్రార్‌ను రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. కొంతమంది కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారని... అయితే భూములను వారికి అప్పగించాలని ఎక్కడా కోర్టు ఆదేశించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. తనపై రూ.100 కోట్ల స్కామ్ ఆరోపణలు చేయడం రాజకీయ ప్రేరిపితమే అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడమే తమ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. అవసరమైతే ప్రజల ముందే వాస్తవాలు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నామని సోమిరెడ్డి చెప్పారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచింది చంద్రబాబుదే

- కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- ఏళ్ల తరబడి ఉన్న గ్రాట్యుటీ సమస్యను పరిష్కరించాం
- సాధ్యమైనంత త్వరలోనే వారికి వేతనాల పెంపు
- అదనంగా 5,000 మంది సహాయకుల భర్తీకి చర్యలు
- హోంమంత్రి వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలి సారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలు గుదేశం ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొ న్నారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరు గుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అంగన్వాడీలకు ప్రతినెలా ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని చెప్పారు.





రాష్ట్రంలో 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూప ర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్ ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు.

**అంగన్వాడీ కేంద్రాల్లో వసతులు**

కూటమి పాలనలో అంగన్వాడీ కేంద్రాల హాజరు శాతం 70 నుంచి 96 శాతానికి పెరిగిందని తెలిపారు. ఏళ్ల తరబడి అంగ న్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ సమస్యను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని, 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో రూ.20 కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే గ్రాట్యుటీ చెల్లింపులకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, ఆర్‌వో యంత్రాలు, టాయిలెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు మంజూరు చేసినట్లు చెప్పారు. చిన్నారుల అభివృద్ధికి ఆట వస్తువులు, పాఠ్య చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు అందజేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి పూర్తిస్థాయి వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. అదనంగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనున్నట్లు చెప్పారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా సాధ్యమైనంత త్వరగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగా న్ని దెబ్బతీసి వెళ్లిందని మండిపడ్డారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు మరిన్ని అప్పులు తెచ్చి వడ్డీ లు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. అయిన ప్పటికీ ప్రతినెలా ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్నది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు.

## జీఎస్టీ వసూళ్లలో మరో మైలురాయి

**- ఫిబ్రవరి నెలలో 5.45 శాతం వృద్ధి**

**- ఏపీ ఆర్థిక వ్యవస్థలో సరికొత్త రికార్డ్**

విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో మరో అద్భుతమైన మైలురాయిని చేరు కుంది. 2026 ఫిబ్రవరి నెలలో నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,061 కోట్లకు చేరి.. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఫిబ్రవరి నెలలో నమోదైన అత్యధిక వసూళ్లుగా రికార్డు సృష్టిం చాయి. గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే ఇది 5.45% వృద్ధిని సూచిస్తోంది. జీఎస్టీ 2.0 సంస్కరణల్లో భాగంగా నిత్యావసర వస్తు వులు, మందులు, సిమెంట్ వంటి వాటిపై పన్ను రేట్లు తగ్గించిన ప్పటికీ, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేసినప్పటికీ ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషం. పన్ను రేట్లు తగ్గడం వల్ల వినియోగం పెరగడం, పటిష్టమైన పర్యవేక్షణ విధా నాలు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మేటి**

దక్షిణాది రాష్ట్రాల వృద్ధి రేటును పరిశీలిస్తే..ఆంధ్రప్రదేశ్ (5.86%) తన పొరుగు రాష్ట్రాల కంటే మెరుగైన స్థితిలో ఉంది. కర్ణాటక: 5.70 శాతం, తెలంగాణ: 4.57 శాతం, తమిళనా డు: 3.10 శాతం, కేరళ: 2.95 శాతం, ఒడిశా: -8.18 శాతం (క్షీణత) మనకంటే వెనుకనే ఉన్నాయి.

**ప్రధానాంశాలు..రంగాలు**

- ఐజీఎస్టీ సెటిల్‌మెంట్: కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.1809.85 కోట్ల ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ లభించింది. ఇది గత ఏడాది కంటే 7.24% అధికం.
- పెట్రోలియం వ్యాట్: పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా రూ.1,442 కోట్ల ఆదాయం లభించింది (3.06% వృద్ధి).
- ప్రొఫెషనల్ ట్యాక్స్: వృత్తి పన్ను వసూళ్లలో ఏకంగా 31.97% భారీ వృద్ధి నమోదైంది.
- ఎస్జీఎస్టీ: స్టేట్ జీఎస్టీ వసూళ్లు రూ.1,251 కోట్లకు చేరుకున్నాయి.

**టెక్నాలజీ, పారదర్శకతకు పెద్దపీట**

ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న వినూత్న చర్యలు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ ద్వారా పన్ను ఎగవేతలను గుర్తించడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) దుర్వినియోగాన్ని అరికట్టడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. అలాగే అధికారుల పనితీరు ఆధారంగా వారికి కీలక బాధ్యతలు అప్పగించే 'పెర్ఫార్మెన్స్-బేస్డ్ ట్రాన్స్‌ఫర్' విధానం కూడా పరిపాలనా సామర్థ్యాన్ని పెంచింది. మొత్తం మీద గడిచిన 11 నెలలుగా ఏపీ జీఎస్టీ వసూళ్లు నిల కడగా పెరుగుతూ వస్తున్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కోలు కోవడమే కాకుండా, పటిష్టమైన ఆర్థిక నిర్వహణకు నిదర్శనంగా నిలుస్తోంది.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- వేతనాల పెంపు కోసం ప్రభుత్వం కృషి
- ఆర్థిక రంగాన్ని భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం
- న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా దివాళా తీయించి భ్రష్టు పట్టించిందని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో వారు చేసిన అప్పులకు, ప్రస్తుతం వస్తున్న రాష్ట్ర ఆదాయంతో పాటు అదనంగా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టా ల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడ ీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగు ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్ వాడీల వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రా ల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటా యించడం జరిగిందని పేర్కొన్నారు.

**ఆలస్యంగా జీతాల చెల్లింపుకు శాశ్వత చెక్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలకు ప్రతినెలా ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వ తంగా చెక్ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. క్షేత్రస్థాయిలో సులభతరంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సేవ లందించేందుకు వీలుగా 58,204 మంది అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడానికి 5జి సేవలతో సిబ్బంది విస్తృత సేవలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం ప్రజా సంక్షేమానిక కూటమి ప్రభుత్వం అహర్నిశలు చేస్తున్న కృషికి నిదర్శనంగా పేర్కొనవచ్చని అన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. అంగన్ వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తాం

- వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి



మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివా రం మీడియా సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది 10 డిమాండ్లలో తొమ్మిది కోర్కెలను ప్రభుత్వం ఇప్పటికే పరిష్కరించింది. అంగన్వాడీ డిమాండ్లపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలిపారు. గతంలో మీరు 40 రోజులు ధర్నా చేస్తే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చంద్రబాబు నాయక త్వంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తాం. అంగన్‌వాడీలకు జీతాలు పెంచి మీకు భరోసా ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని తెలిపారు. 5000 అంగన్‌వాడీ కేంద్రాలను మినీ నుంచి మెయిన్ గా ఉన్నతీకరించాం. వాటిల్లో సౌకర్యాలు కల్పించాం. 56 వేల మొబైల్ ఫోన్ల పంపిణీ చేశాం. యాప్‌లు తగ్గించే కార్యక్రమం అమలు చేశాం. ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాం. వేసవిలో 15 రోజులు సెలవులు ఇచ్చాం. ఆట వస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇచ్చాం. చనిపోయిన వారికి మట్టి ఖర్చులు రూ.15,000 వేలు ఇస్తున్నాం. రాష్ట్రం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, చంద్ర బాబు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. ధర్నాలు సమస్యలకు పరిష్కారాలు కాదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని సూచిం చారు. అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో అంగన్వాడీలకు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంపు ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా, సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి జీతా ల సమస్యపై పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రలోభపెట్టినా రోడ్డుపైకి రాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ధర్నాలు, ఆందోళనలు విరమించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అంగన్వాడీ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్నదని స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ



నిమ్మాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. టెక్కలి, నందిగాం మండలాల ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం లేకుండా పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. సాగు, తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు. పింఛన్లు విషయంలో అర్హత ఉన్న వారికి నూతన ఫించన్ మంజూరు చేస్తామన్నారు. అనర్హుల పింఛన్లు తొలగించి అర్హులకు మంజూరు చేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వినతులు ఇచ్చేందుకు ముందుగా నిర్దేశించిన మండల నాయకులు, ప్రజలు వినతులు అందజేయాలని సూచించారు.

గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని పంచాయతీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్ని గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, ఇంటింటి తాగునీరు పథకం అమలులో ఎక్కడా ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన గడువు కంటే ముందుగానే పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రమాణాలు పాటించకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, సమయపాలనతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి సూచించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారులు సుదాకర్ పాల్గొన్నారు.

# టీడీపీతోనే అంగన్‌వాడీ ఉద్యోగుల సంక్షేమం

## ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పేర్కొన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటుంది.లి గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచింది.లి ?అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందించడమైనది. అంగన్వాడీ సెంటర్, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాలకు వేసవిలో 15 రోజులు సెలవులు, ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి వీలుగా చార్టులు, ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు అందించారు.లి అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్నదన్నారు.



# టీడీపీ పాలనలోనే అంగన్‌వాడీ ఉద్యోగులకు ఊరట

## ఎమ్మెల్యే కోళ్ల అచ్యుత కుమారి వెల్లడి



శృంగవరపుకోట (చైతన్యరథం): అంగన్‌వాడీ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టింది. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్‌ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసింది. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ. 20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచింది.

# ఎమ్మెల్యే చొరవతో 7 లైన్ల రహదారికి నిధులు

## విజయనగరం మండల పార్టీ నాయకులు

విజయనగరం (చైతన్యరథం): శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చొరవతో మండలం పరిధిలో గల 7 రహదారుల నిర్మాణం (15.068 కి.మీ.) కోసం రూ.7.67 కోట్లు నిధులు మంజూరు అయినట్లు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మండల పార్టీ నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిచడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమౌతుందనే ఆలోచనతో గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు మండల పరిధిలో ఉన్న అన్ని రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజల తరపున ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

# చురుగ్గా రోడ్డు విస్తరణ పనులు : ఎమ్మెల్యే గొండు



శ్రీకాకుళం (చైతన్యరథం): ఆముదాలవలస రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం శ్రీకాకుళం కాంప్లెక్స్ దరి, జిల్లా కోర్టు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ గారు మాట్లాడుతూ... రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారి వెడల్పు పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ ఏ.డి, స్థానిక కూటమి నాయకులు, గుత్తేదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, జె. ఆర్.పురం గ్రామ వాస్తవ్యులు గందామని రమణ అను వ్యక్తి అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులకు గాను గౌరవ విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ద్వారా సీఎం సహాయ నిధికి అర్జీ పెట్టగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కును ఎంపీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# ఆర్తులను ఆదుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, (చైతన్యరథం): ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, స్థానిక శాసనసభ్యుడిగా మాత్రమే కాకుండా మనసున్న మంచి వ్యక్తిగా ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్నారు. మడకశిర మండలం, ఛత్రం గ్రామానికి చెందిప తెలుగుదేశంపార్టీ కార్యకర్త విజయ్ కుమార్ పక్షవాతం వ్యాధికి గురై, మంచానికే పరిమితమై, ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ, కుటుంబ పోషణ సైతం కష్టతరమైన విషయం ఎం.ఎస్.రాజు దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా పార్టీ కార్యకర్త విజయ్ కుమార్ సతీమణిని పిలిపించి జరిగిన విషయంపై ఆరా తీశారు. చాలా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పిన విజయ్ కుమార్ సతీమణి భావోద్వేగంతో చెప్పిన మాటలు విన్న ఎం.ఎస్.రాజు చలించిపోయారు. వెనువెంటనే సొంత నిధులు లక్ష రూపాయల చెక్కును విజయ్ కుమార్ సతీమణికి అందజేశారు. కుటుంబానికి అండగా నిలబడతామని, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను ఆదుకోవడం తన కర్తవ్యమని ఆమెకు ఎం.ఎస్.రాజు భరోసా ఇచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాన్ని లక్ష రూపాయలతో ఆదుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు విజయ్ కుమార్ భార్య కృతజ్ఞతలు, ధన్యవాదాలు చెప్పారు. ఏ ఇబ్బంది ఉన్నా పార్టీ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు.

# రూ. 90 లక్షలతో అల్లూరులో సెంట్రల్ లైటింగ్



నెల్లూరు, (చైతన్యరథం): అల్లూరు మండల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అల్లూరు మండలంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో ఓఎన్ జీసి కంపెనీ సిఎస్ఆర్ నిధులు 90 లక్షలతో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ కు శంకుస్థాపన, ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సొంత నిధులతో నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓఎన్ జీసి కంపెనీ సిఎస్ఆర్ నిధులతో అల్లూరులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి చేస్తామన్నారు. అల్లూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అల్లూరులో అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి సొంత నిధులు వెచ్చించి టీడీపీ మండల పార్టీ కార్యాలయం నిర్మించడం మంచి పరిణామన్నారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాజ్యసభ సభ్యుల బీద మస్తాన్ రావు మాట్లాడుతూ అల్లూరు వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కంపెనీలు తమ సిఎస్ఆర్ నిధులతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. పాఠశాలలో డిజిటల్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ అల్లూరు అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక అభివృద్ధి పని ఇక్కడ చేపట్టలేదని చెప్పారు. అల్లూరులో అభివృద్ధి కార్యక్రమాలకు 30 కోట్లు అవసరమని, ఇద్దరు ఎంపీలు దీనిపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న నెల్లూరులో అనేకమంది ఉన్నారని, వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ లైటింగ్ కు కృషి చేస్తున్న ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా సొంత నిధులు వెచ్చించి టిడిపి మండల పార్టీ కార్యాలయం నిర్మించామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కార్యాలయంలో సంప్రదించవచ్చని చెప్పారు. అల్లూరు అభివృద్ధిలో భాగంగా 90 లక్షలు నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనుండడం గొప్ప విషయమని చెప్పారు. ఈ సందర్భంగా ఓఎన్జిసి కంపెనీ వారికి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి, టిడిపి నాయకులు బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, బండి అమర్ రెడ్డి, అంబటి రాజేంద్ర, రామిశెట్టి కృష్ణ చైతన్య, బీద గిరిధర్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, సామంతుల పరందామరెడ్డి, గుడి హరిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

## పాతపట్నంఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్లు ఇతర చిరు ఉద్యోగుల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను వివరించారు. అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు.అలాగే ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుని,జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు,బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్ఫోన్లు అందించామని,వీటి ద్వారా గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు అందుతున్నాయని వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుండి 96 శాతానికి పెరగడం కూటమి పాలన ఫలితమని తెలిపారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, ాలు, ంఎలు, ఇండక్షన్ స్టవ్లు, నాణ్యమైన వంట పాత్రలు,ఆటవస్తువులు,బోధన చార్టులు వంటి సదుపాయాలు కల్పించామని చెప్పారు.వేసవిలో 15 రోజుల సెలవులు ఇవ్వడం ద్వారా కార్యకర్తలకు ఉపశమనం కల్పించామని వివరించారు.ఏళ్ల తరబడి ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను నిజం చేస్తూ 2025 బడ్జెట్లో రూ.20 కోట్లు కేటాయించామని తెలిపారు.5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తూ, మినీ కార్యకర్తలకు టీచర్ పదోన్నతులు కల్పించనున్నామని, కొత్తగా 5,000 మంది సహాయకులను నియమించనున్నామని వెల్లడించారు.

అంగన్వాడీలు ప్రతిపాదించిన 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత త్వరగా అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

# అన్నదాతలను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు తరువాతే ఎవరైనా!

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం):ఆరుగాలం శ్రమించే అన్నదాతలను ఆదుకోవడంలో, చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా నిలుస్తారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. స్థానిక పాత మార్కెట్ యార్డ్లో ప్రభుత్వ నిర్వహణలో జీడీసీఎమ్ఎస్ఎస్సీ, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పాత మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రత్తిపాటి, జీడీసీఎమ్ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు, కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ప్రత్తిపాటి. వారి అభిప్రాయాలు, ఆలోచనలను మార్క్ ఫెడ్ అధికారులకు తెలియచేశారు. శనగల కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలని దిగుబడి తక్కువగా ఉన్నందున ప్రతిరైతుకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గతంలో పొగాకు, మిర్చికి అదనంగా బోనస్ ఇచ్చిన చంద్రబాబు కూటమిప్రభుత్వంలో మిర్చి, పొగాకు, మామిడి రైతుల్ని ఆదుకున్నారు. కష్టకాలంలో రైతులకు అండగా నిలవడంలో చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా ఉంటారని, ఇదే వాస్తవమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో 2014–19 మధ్య కూడా పలు పంటలకు సరైన మద్దతు ధర లేనప్పుడు చంద్రబాబు రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. పొగాకుకు క్వింటాలుకు అదనంగా రూ.2వేలు, మిర్చికి రూ.1500లు చెల్లించి రైతులకు అండగా నిలిచారన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మిర్చి రూ.11వేలకు కొనేలా చేశారని, మామిడి, పొగాకు రైతుల్ని ఆదుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఏఐ పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి, రైతుల్ని రాజులుగా మార్చాలన్న గొప్ప ఆలోచనలోచంద్రబాబు ఉన్నారని, ఆ దిశగానే ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన బిల్ గేట్స్ తో సంప్రదింపులు జరిపారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.5 వేల నుంచి రూ.5,100 మాత్రమే చెల్లిస్తున్నందున కూటమిప్రభుత్వం శనగల కొనుగోళ్లకు సిద్ధమైందని ప్రత్తిపాటి చెప్పారు.



జీడీసీఎమ్ఎస్ఎస్సీలు, సొసైటీల ద్వారా క్వింటాలుకు రూ.5,875లు శనగరైతులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది శనగల కొనుగోళ్లలో పారదర్శకంగా వ్యవహరించాలని, శనగల్లో తేమశాతం పెద్దగా ఉండదు కాబట్టి, రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధర దక్కేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, మహిమర్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, మార్క్ ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, బిజినెస్ మేనేజర్ హరిగోపాల్, డిఏవో జగ్గారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథులు అంగన్‌వాడీ ఉద్యోగులు

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): మహిళలు, చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. చరిత్రలో తొలిసారిగా అంగన్వాడీ వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని వెల్లడించారు. అదేవిధంగా ప్రతి కేంద్రానికి టీవీ, ఆర్ఓ యంత్రాలు, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు, ఆయాల నియామకం, వేసవిలో 15 రోజుల చొప్పున సెలవులు, పిల్లల కోసం ఆటవస్తువులు, పాఠాలు చెప్పేందుకు చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు అందించామని వివరించారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా సేవలలో వేగం, పారదర్శకత పెరిగిందని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత సమర్ధవంతమైన సేవలు అందుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని తెలిపారు. 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో గ్రాట్యుటీ చెల్లింపుల కోసం రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అమలు దిశగా చర్యలు ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్నామని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి పూర్తి స్థాయి వేతనాలు అందించనున్నామని తెలిపారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి భారీ అప్పుల భారాన్ని మోపిందని విమర్శించారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు చైతన్యరథం): తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ప్రత్యేక శ్రద్ధతో మౌలిక సదుపాయాల ఏర్పాటుతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పోరంకి పరిధిలో సాధారణ నిధులు 78.55 లక్షల రూపాయల నిధులతో పోరంకి నిడమానూరు పోరంకి ప్రధాన రహదారి నుండి బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ వరకు సిమెంట్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శిలాఫలకం వద్ద కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, పెనమలూరు నియోజకవర్గంలో ప్రజలందరికీ మెరుగైన సమాజాన్ని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కృషి చేస్తున్నానని, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో గడచిన 20 నెలల కాలంలో కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేశామని, రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేట్లపాలెం మృతులకు అంత్యక్రియలు మహాప్రస్థానం వాహనాల్లో స్వగ్రామాలకు తరలింపు

విజయవాడ (చైతన్యరథం): వేట్లపాలెం ప్రాంతంలో జరిగిన దురదృష్టకర ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. బాధిత కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించేందుకు "మహాప్రస్థానం" ప్రత్యేక వాహనాలు సకాలంలో సేవలందించాయి. ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వగ్రామాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు అవసరమైన సహకారం కూడా అందించబడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం, మానవత్వానికి నిదర్శనం. ప్రజల దుఃఖంలో పాలుపంచుకుంటూ, అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.




# ఎ.కొండూరు మండలానికి కృష్ణా జలాలు



- దశాబ్దాలుగా వెంటాడుతున్న సమస్యకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో శాశ్వత పరిష్కారం
- జలజీవన్ మిషన్ కింద కిడ్నీ బాధితులకు కృష్ణా జలాలు అందించే పనులు పూర్తి
- కృష్ణా నది నుంచి తాగునీరు అందించేందుకు పూర్తయిన పైపులైన్ల ఏర్పాటు, ట్యాంకుల నిర్మాణం
- మొత్తం 38 ప్రభావిత ప్రాంతాలకూ ఒకేసారి నీరు అందించేలా ఏర్పాట్లు
- ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు లేదా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వచ్చే అవకాశం

విజయవాడ (చైతన్యరథం): తిరువూరు నియోజకవర్గంలోని ఎ.కొండూరు మండల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో కిడ్నీ బాధితులకు స్వచ్ఛ జలాలు అందించేందుకు జలజీవన్ మిషన్ కింద సూమారు రూ.50కోట్లతో నిర్మిస్తున్న కృష్ణా జలాల ప్రాజెక్టు తుది దశకు చేరుకుంది. మండలంలోని 38 గ్రామాలకు 100శాతం ఇంటింటా పైపులైను కనెక్షన్లు కల్పించే లక్ష్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సీపీడబ్ల్యుఎస్ విస్తరణ పనులను వేగవంతం చేయించారు.

ఎ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో 56,481 మంది జనాభాకు 43 పాత ట్యాంకుల(ఓహెచ్ఎస్ఆర్)కు మరమ్మతులు చేయించడంతో పాటు 12 కొత్త ట్యాంకులు (ఓహెచ్ఎస్ఆర్) నిర్మించారు. ఇబ్రహీంపట్నం వీటీపీఎస్ కెనాల్‌లో ఫిల్టర్ చేసి ఈ 55 ట్యాంకులకు శుద్ధి చేసిన నీటిని కుదప వరకు... అక్కడి నుంచి విస్సన్నపేట, గంపలగూడెం, ఎ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తారు.

జలజీవన్ మిషన్ కింద 2023లో సూమారు రూ.50కోట్ల వ్యయంతో కృష్ణా జలాల ప్రాజెక్టు మంజూరు కాగా గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ కిడ్నీ బాధితులకు కృష్ణా జలాలు అందించాలనే లక్ష్యంతో తరుచుగా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశాలు నిర్వహించి పనులు వేగవంతం అయ్యేలా కృషి చేశారు. ఈ ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు ముందు ఆర్‌డబ్ల్యుఎస్ (గ్రామీణ నీటి సరఫరా)తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ జవనరి 10న ఎ.కొండూరు మండలం కోదూరు, పెద్ద తండా గ్రామాల్లో పర్యటించి వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు, నాణ్యత, పైపులైన్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

మార్చి నెలలోనే కృష్ణా జలాల ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల్లో ఒకరు ప్రారంభోత్సవం చేసే అవకాశం వుంది.

### సీకేడీ గ్రామాలకు తాత్కాలికంగా ట్యాంకర్ నీరు

ఎ.కొండూరు మండలంలో సీకేడీ ప్రభావం ఎక్కువగా వున్న 21 గ్రామాలకు కుదప సంప్ నుంచి 4వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందేలా ఎంపీ శివనాథ్ ఏర్పాట్లు చేశారు. కృష్ణా జలాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు ట్యాంకర్లతో మంచినీరు సరఫరా జరిగేలా ఆయన ఏర్పాట్లు చేశారు.

ఇంటింటా పైపు కనెక్షన్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుండటంతో ఎ.కొండూరు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం చూపించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్‌కు వారు కృతజ్ఞతలు చెప్పారు.

## కృష్ణా జలాలు సరఫరా అయ్యే 38 గ్రామాలివే

కుమ్మరికుంట్ల, పాత రేపూడి, కొత్త రేపూడి, ఈస్ట్ మాధవరం, వెస్ట్ మాధవరం, మెట్ట తండా, రేపూడి తండా, కృష్ణారావుపాలెం, మాన్సింగ్ తండా, కేస్య తండా, పెద్ద తండా, చైతన్యనగర్, చీమలపాడు, వెంకట తండా, లక్ష్మీపురం, దీప్లా నగర్, కరుణాపురం, కొండూరు తండా, ఎ.కొండూరు, పాత కొండూరు, అట్లప్రగడ, గొల్లమందల, గొల్లమందల తండా, రామచంద్రాపురం, కంభంపాడు, కోదూరు, మారేపల్లి, గునిచింతలపాడు, పోలిసెట్టిపాడు, కోమటికుంట, గోపాలపురం, వల్లంపట్ల, కొత్తూరు, H/W ఆఫ్ హరిజనవాడ, వడ్డెర బజార్ ఆఫ్ వల్లంపట్ల, జిల్లకుంట, రెడ్డి బజార్ ఆఫ్ వల్లంపట్ల, జానలగడ్డ.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు జిల్లా సంగంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకపోవడం, నిల్వ చేయలేక ఇబ్బందులు పడటం అనేకసార్లు చూశానని, రైతు కంట కన్నీరు చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. "గత ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటి దయనీయ పరిస్థితులు రానివ్వకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆ పరిస్థితులు 90 శాతం మారాయి. రైతులు దళారుల బారిన పడటం, డబ్బు కోసం తిరిగే పరిస్థితులు ఇప్పుడు లేవు. కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ధాన్యం అమ్మిన 24గంటల్లోనే, నేరుగా వారి అకౌంట్లలో డబ్బు జమ అవుతోంది.



## డాక్టర్ గొట్టిపాటికి మద్దతుగా నిలుద్దాం : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

దర్శి చైతన్యరథం): ఓడినా .. గెలిచినా... ప్రజల మధ్య ఉంటూ ప్రజా చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి మద్దతుగా నిలవాలని టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. దర్శి పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో ఆదివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపును ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. వారసత్వంగా వచ్చిన రాజకీయ ఈ తరం సరికొత్త నేత డాక్టర్ లక్ష్మీ అని ఓడినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ప్రతినిత్యం ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీ ఈనాటి యువ రాజకీయ నాయకులకు ఆదర్శనీయమన్నారు. పేద ప్రజలకు అండగా ఉండాలని ప్రజలకు మంచి చేయాలని తపనతో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపుకు దర్శి ప్రజానికం హాజరై జయప్రదం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం, జబ్బుల నిర్ధారణ, ఉచితంగా మందులు పంపిణీ ఇలా పేద వర్గాలకు అండగా ప్రతి ఏటా మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్న డాక్టర్ లక్ష్మీ సంకల్పం ఆదర్శనీయమన్నారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో జరిగిన సమావేశంలో కూడా డాక్టర్ లక్ష్మీ డిగ్రీ కళాశాల కావాలని అందుకు నిధులు మంజూరు చేయాలని, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూలు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఇలా నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు మెరుగైన వైద్యం కోసం ఆమె పడుతున్న తపన దగ్గరగా చూశానన్నారు. ఇలా ప్రజల కోసం మేలు చేసే మంచి చేసే డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ని ఆదరించండి అభిమానించండి వచ్చే ఎన్నికల్లో మన కూటమి అభ్యర్థిగా డాక్టర్ లక్ష్మీనికి అఖండ విజయంతో గెలిపించాలని ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మెడికల్ మెగా క్యాంపుకు హాజరైన అశేష ప్రజానీకానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం నిర్వహించే మెడికల్ క్యాంపు ఈరోజు నిర్వహించామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు.

# యుద్ధం ఆగిపోయి శాంతి నెలకొనాలని ప్రార్థనలు



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని కోటమిట్ట లోగల మస్జిద్ ఏ సహాబా లో నిర్వహించిన ఇఫ్తార్ విందు లో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, యావత్ ప్రపంచం అల్లకల్లోలంగా మారిందని, మిస్సైల్ వల్ల 50 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాలు వెంటనే ఆగిపోవాలని ప్రపంచశాంతి నెలకొనాలని అల్లాహ్ ను ప్రార్థించామని తెలిపారు. ప్రాణహాని ఆస్తి నష్టం కలగకుండా అన్ని దేశాలు రాజకీయ వచ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో ప్రజలు క్షణక్షణం భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారని అన్నారు. మాటలతో పోయేదాన్ని యుద్ధాల వరకు తెచ్చుకోకూడదని యుద్ధాలు వెంటనే ఆపాలని కోరారు. యావత్ ప్రపంచంలోనీ ప్రతి ముస్లింలు యుద్ధాలు ఆగాలని భగవంతున్నీ ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## చేనేతలకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు







కోవూరు, (చైతన్యరథం): నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఅమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. చేనేత కుటుంబాలకు ఆధునిక నేత పరికరాలు అందచేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు స్థానిక చేనేత కార్మికులు కూటమి పార్టీల కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి చేనేత కుటుంబాలకు చేనేత క్లస్టర్ అమలులో భాగంగా 90 శాతం సబ్సిడీతో 84 చేనేత కార్మికులకు ఆధునిక నేత పరికరాలతో పాటు 25 మంది లబ్దిదారులకు 20 వేల సబ్సిడీతో 25 లక్షల ముద్రా రుణాల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాటూరు, గుమ్మళ్ల దిబ్బ చేనేత కార్మికుల దశాబ్దాల కలగా మిగిలిన చేనేత క్లస్టర్ తన హయాంలో సాధించడం సంతోషంగా ఉందన్నారు. చేనేత క్లస్టర్ ద్వారా నేతన్నలకు 76 లక్షల మేర లబ్ది జగనుందని తోలి విడతలో భాగంగా 28 లక్షల అర్హులైన 84 మంది నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక నేత పరికరాల అందచేస్తున్నట్టు పేరొకొన్నారు. మలి విడతలో చేనేత కార్మికులు కట్టాల్సిన 10 శాతం మొత్తాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారే చెల్లిస్తారని ఆయన నేతన్నలకు హామీ యిచ్చారు. చేనేతల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వివిధ సబ్సిడీలు వర్తించే సంక్షేమ పథకాల గురించి అధికారులు చేనేత కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేనేతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పథకాలను సాధనకై కృషి చేస్తానని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా హామీ యిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్ గార్లు చేనేత కార్మిక పక్షపాతులని అందుకే చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీని భరిస్తూ నేతన్నలకు రాష్ట ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. విశాఖపట్నంలో మెగా యూనిటి హ్యాండ్ లూమ్ మాల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా నుంచి వారి నేత ఉత్పత్తులు విక్రయించుకునేలా అవకాశం కల్పించిందని రానున్న ఏప్రియల్ మాసం నుంచి చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. చేనేత ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించాలంటే నేతన్నలకు మాడ్రన్ డిజైన్లలో ప్రత్యేక శిక్షణ యివ్వాలన్న అవసరాన్ని గుర్తించి 5 కోట్లతో వ్యయంతో 4 వీవర్స్ కార్యశాలలు ఏర్పాటుచేస్తున్నారంటూ రాష్ట ప్రభుత్వం చేనేత సంక్షేమం విధానాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. చేనేత కార్మికులకు అండగా ఉంటానని ఆమె హామీ యిచ్చారు. 30 ఏళు ్గా కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో కదలిక తెచ్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు గారిదని సెజ్ లో గాయత్రి రెన్యూబుల్ ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ కశంకుస్థాపన కోవూరు యువత పాలిట స్వర్ణయుగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. కిసాన్ సెజ్లో త్వరలో రానున్న టాటా సోలార్ పవర్ తదితర పరిశ్రమల వివరాలను ఆమె తెలిపారు. కోవూరు యువత ఉద్యోగాల కోసం పొరుగు రాష్టాలకు వెళ్లాల్సిన అవసరం రాదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయిలు చెల్లించేందుకు కృషి చేస్తానన్నారు. తనను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన కోవూరు ప్రజల రుణాన్ని కోవూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానన్నారు. ఆర్డీఎస్ పథకంలో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో విద్యుత్ లైన్స్ ఆధునీకరించామని ఇకపై కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అడిషనల్ డైరెక్టర్ ప్రసాద్ రావు, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు యాకశిరి వెంకటరమణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నాగారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక నాయకులు పిచ్చుక మధుసూదన్ రావు, చింతలపూడి పెంచలయ్య, తాటిపర్తి విజయకుమార్, మైనారిటీ నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయం చేసింది.. చేసేదీ చంద్రబాబే!

### అంగన్వాడీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన, డిమాండ్ల పై అసెంబ్లీలో కూడా ప్రస్తావన



రాప్తాడు, (చైతన్యరథం): అంగన్వాడీలకు మొదటి నుంచి న్యాయం చేసింది.. చేసేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం నెమళివరం, పాతపాళ్యం గ్రామాల్లో ఆమె ఆదివారం పర్యటించారు. పలువురు నేతల ఇంట జరిగిన శుభకార్యాలలో ఆమె పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లను పరిశీలించారు. అలాగే ఇంకా నిర్మించాల్సిన రోడ్డు మార్గాల గురించి గ్రామస్థులు, టీడీపీ నాయకులతో చర్చించారు. అనంతరం అంగన్వాడీల సమస్యల గురించి స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వారు ఇప్పటికే తన దృష్టికి అనేక సమస్యలు తీసుకొచ్చారని.. వాటిని అసెంబ్లీలో సైతం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించినట్టు చెప్పారు. అంగన్వాడీ చరిత్రలో లేని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా దృష్టిలో ఉంచుకుని వారి ఆందోళనలు విరమించాలని కోరారు. ప్రభుత్వం ఎప్పటికీ మీ పక్షాన ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యే సూచించారు..



# మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

### 59 మంది లబ్ధికి స్పౌస్ పెన్షన్ల పంపిణీ, పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని ఆముదాలవలస పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ఇటీవల కాలంలో భర్తను కోల్పోయిన మహిళలకు స్పౌస్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, కుటుంబంలో ప్రధాన ఆధారమైన భర్తను కోల్పోయిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న మహిళలకు పెన్షన్ రూపంలో అందిస్తున్న ఈ సహాయం వారికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారతకు కట్టుబడి ఉందని, ఆముదాలవలస నియోజకవర్గంలో ఎవరూ సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధికారులు,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న మహిళలు ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం

### రోళ్ల మండల టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సమీక్ష



మడకశిర (చైతన్యరథం): రోళ్ల మండలంలోని బొమ్మగొండనహళ్లి, హెొట్టెబెట్ట గ్రామాల టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. గ్రామాల్లో సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు, కల్వర్టుల విషయంలో సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అనంతరం గ్రామంలో పార్టీ బలోపేతం అంశంపై నాయకులతో సమీక్షించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా గ్రామాల్లో పార్టీ, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. కూటమి పాలనలో రాష్ట్రానికి, మడకశిర నియోజకవర్గానికి జరుగుతున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తక్షణం తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నానని, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తగినన్ని నిధులు ఇస్తున్నారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేపట్టబోయే కార్యక్రమాలను, యువతకు రాబోయే ఉద్యోగ అవకాశాలను ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇనివ్వాలని, అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నాయకులు, అధికారులు సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# టీటీడీ ప్రతిష్ట దిగజార్చే కుట్ర



చిత్తూరు, (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడు పైన ఈరోజు వైఎస్ఆర్సిపి నాయకులు ఎడిటెడ్ వీడియోస్ తో అసభ్యకరంగా చిత్రీకరించి టిటిడి పైన, బిఆర్ నాయుడు గారి పైన బురద చల్లడానికి ప్రయత్నం చేయటం దురదృష్టకరం, విచారకరం .హిందూ మతాన్ని, వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం కరుణాకర్ రెడ్డికి తగదు. టీటీడీ చైర్మన్ గా దిగిపోయినప్పటి నుండి కరుణాకర్ రెడ్డి గారు వచ్చిన చైర్మన్ లందరూ పైన బురద చల్లడం! తక్షణం రాజీనామా చేయాలనటం! ఆయన పదవీ పైత్యానికి నిదర్శనం. త్వరలో ఏకపక్ష కమిషన్ ఏక సభ్య కమిషన్ కల్తీ నెయ్యి, పరకామణి చోరీ, ఇతర స్కాం ల పైన విచారణ చేయడానికి రానున్న సందర్భంలో... ఒక్కరోజు ముందుగా ప్రజల యొక్క ,భక్తుల యొక్క, దృష్టిని మరల్చడానికి ఈ ఎడిటెడ్ వీడియోని ప్రజల్లోకి సామాజిక మాధ్యమాల్లో ,తన నీలి మీడియా సాక్షి పత్రికలో ప్రచారం చేయడం దురదృష్టం. కరుణాకర్ రెడ్డి గారు చైర్మన్ గా ఉన్నప్పుడు టీటీడీలో కోటి భగవద్గీతల ముద్రణ పేరుతో దాదాపు 70 కోట్ల రూపాయలు స్వాహా చేసి ముద్రించినటువంటి భగవద్గీతలన్నీ కూడా ఇప్పటికీ గోడౌన్ లో మురుగుతున్నాయి. కరుణాకర్ రెడ్డి హయాంలో జరిగినటువంటి వందల కోట్ల రూపాయల అవినీతి బండారం త్వరలోనే బయటపడుతుందని, తన పాపాల పుట్ట బద్దలు పోతుందనే విషయాన్ని గ్రహించి ఇటువంటి ఎడిటెడ్ వీడియోస్ ని తయారు చేసి స్వామి వారి పైన, టిటిడి చైర్మన్ పైన బురద చల్లే కార్యక్రమాన్ని తీసుకున్నారు. కల్తీ నెయ్యిలో తన యొక్క పాపాలన్నీ బయటపడిందని, ప్రజలు దాన్ని గట్టిగా విశ్వసిస్తున్నారని తెలుసుకొని, ఈ వ్యవహారం నుండి బయటపడడానికి ఇటువంటి చీప్ రాజకీయాలు చేస్తున్నారూ. భూమన నీ చీప్ రాజకీయాలు మానుకోకపోతే వెంకటేశ్వర స్వామి తగిన రీతిలో బుద్ధి చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ధరణి ప్రకాష్, చిత్తూరు వాణిజ్య విభాగం గోపాల్ పాల్గొన్నారని తెలుగుదేశం పార్టీ సప్తగిరి ప్రసాద్ రాష్ట్ర అధికార ప్రతినిధికల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసులను దృష్టిమళ్లించేందుకే వైసీపీ హంగామా అన్నారు.





తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానిస్తున్న చైతన్యరాజు

# ఆత్మగౌరవానికి ప్రతీక మన తెలుగు భాష

## ప్రపంచ తెలుగు మహాసభల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉద్ఘాటన

అమలాపురం (చైతన్యరథం): సుదీర్ఘ చరిత్ర, మహోన్నత సాహిత్య సంపద, అద్భుతమైన సాంస్కృతిక వైభవం కలిగిన తెలుగు భాష తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని కిమ్స్ ప్రాంగణంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, కిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అధినేత చైతన్యరాజు సారధ్యంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో రెండో రోజైన ఆదివారం గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రసిద్ధ కవి, విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు అన్న మాటలు ఈనాటికీ స్ఫూర్తి నింపుతున్నాయన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి విచ్చేసిన తెలుగువారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి తెలుగు భాషా వికాసంలో మహత్తర పాత్ర పోషించిన భాషావేత్త, సంస్కర్త అన్నారు. ముఖ్యంగా వ్యవహారిక తెలుగు ప్రాచుర్యానికి కృషి చేసిన ఆయన తెలుగు భాషను ప్రజలకు చేరువ చేశారన్నారు. తెలుగు అమృత భాష అని... మన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుచేస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలోనూ తెలుగు భాష ప్రాచుర్యం పొందుతూనే ఉందని, దీనిని ప్రోత్సహించాలన్నారు.

తెలుగు భాష సంస్కృతిని, ఔన్నత్యాన్ని, విలువలను కాపాడడానికి భావితరాల వారు ముందడుగు వేయాలని కోరారు. సుమారు 100 మిలియన్ల తెలుగు ప్రజలు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో విస్తరించి ఉన్నారన్నారు. వారంతా తెలుగు భాష గొప్పదనాన్ని విస్తృతం చేసి, తెలుగు భాష ఉనికిని కాపాడుకోవాలన్నారు. తెలుగు భాష ఔన్నత్యం, మాధుర్యం, వైభవాలను అనేక మంది మహానుభావులు ప్రశంసించారన్నారు. ఎందరో మహనీయులు సంస్కృత మహాభారతాన్ని తెలుగులో ప్రారంభించి తెలుగు భాషకు శాస్త్రీయ బలం చేకూర్చారన్నారు. తెలుగు కూడా శాస్త్రీయ రచనలకు తగిన గొప్ప భాష అని నిరూపించారన్నారు. తెలుగు భాషలో శాస్త్ర, కవిత్వ రచనలు చేయగల సామర్థ్యం ఉందని రుజువు చేశారన్నారు.

### తెలుగు భాష మన జీవన విధానం

తెలుగు భాష కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాదని... మన సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానమని గవర్నర్ అన్నారు. నన్నయ, తిక్కన, ఎర్రాప్రగడ వంటి మహాకవుల ద్వారా మహాభారతం ఆంధ్రీకరణం జరగడం తెలుగు సాహిత్య చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు. పోతన భాగవతం, వేమన సుభాషితాలు మన జీవిత విలువలను ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. విదేశాల్లో నివసిస్తున్న తెలుగు పిల్లలు మన భాషను, మూలాలను మరువకూడదన్నారు. భాషను కాపాడటం అంటే కేవలం పాఠ్యపుస్తకాల్లో కాదని దానిని దైనందిన జీవితంలో ఉపయోగించడం



అన్నారు. సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేయడం, కొత్త తరాలకు అందించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆముక్తమాల్యద గ్రంథంతో శ్రీకృష్ణదేవరాయలు తెలుగు కవిత్వం ఔన్నత్యాన్ని చాటారన్నారు. తెలుగు భాష దేశ భాషల్లో అగ్రగణ్యమైనదన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునిక తెలుగు గద్యానికి పితామహుడని... సరళమైన, సుస్పష్టమైన తెలుగు వాడకాన్ని ప్రోత్సహించారన్నారు. తెలుగు భాషలో సామాజిక సంస్కరణ భావజాలాన్ని వ్యాప్తిచేశారన్నారు. తెలుగు భాషను సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా భావించారన్నారు. తెలుగు భాషలో తీర్పు చెప్పే వారికి సహనం, చదువులు బోధించే వారికి ఓర్పు ఉండాలని సూచించారు. ఆదికవి నన్నయ మహాభారతానికి సంస్కృత శైలిని తెలుగు భాషలో ప్రవేశపెట్టి తెలుగు సాహిత్యానికి పునాది వేశారన్నారు. తిక్కన మహాభారతాన్ని కొనసాగించి సులభమైన భాషలో రచనలు చేసి ప్రజల్లో తెలుగు ప్రాచుర్యం పొందేలా చేశారన్నారు. ఎర్రాప్రగడ మహాభారతాన్ని పూర్తిచేసి తెలుగు సాహిత్యాన్ని మరింత బలపరిచారన్నారు. కవిత్రయంగా పేరొందిన వీరి కృషితో తెలుగు భాష సాహిత్య రంగంలో స్థిరపడిందన్నారు. తెలుగు భాష వ్యాప్తికి కృషి చేసిన ఎందరో మహనీయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పోటీలు, స్టాల్స్ నిర్వహిస్తూ భావితరాలకు తెలుగు ఔన్నత్యాన్ని చాటిచెప్తున్న, తెలుగు ప్రాచుర్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న చైతన్యరాజును గవర్నర్ అభినందించారు.

### తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి: మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ భాషలకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, దీనిని దీటుగా ఎదుర్కొని తెలుగు భాష ఔన్నత్యాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మహాసభల ద్వారా యువతను ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచన చేసిన చైతన్యరాజు అభినందనీయుడన్నారు. ఆంధ్ర ఉద్యమం మూలంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయన్నారు. అనేక జాతులు, భాషలు కలవారు తమ భాషను వారి రాష్ట్రాల్లో కచ్చితంగా అమలు చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భాషను కాపాడుకోవాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించారని, ఆ దిశగా మాతృభాష ప్రాచుర్యానికి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తెలుగు మాధ్యమం ప్రాచుర్యానికి అందరి అనుమతితో, నిబద్ధతతో తీర్మానించాల్సిన అవసరం ఉందన్నారు. కర్ణాటకలో కన్నడ భాషను నిర్బంధంగా బోధిస్తున్నారని... అదే విధంగా మనకు డిగ్రీ వరకు విద్యా బోధన తెలుగులోనే జరగాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటమే జీవితం అవుతోందని, ఆచరణలోకి రావట్లేదన్నారు. తెలుగు భాషపై ఉన్న మక్కువతో తాను దివిసీమ నుంచి కోనసీమ వచ్చానన్నారు. ఆస్ట్రేలియాలో తెలుగు వారు తెలుగు ప్రాంతం నుంచి రచయితలను తీసుకెళ్లి పద్యాలు నేర్పించి తెలుగు అభిరుచులను నిలబెట్టే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారు తాము తెలుగువారిమని చెప్తే ఇబ్బందులు ఎదురవుతాయనే భావన కలిగి ఉన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానంలో ఉండే తెలుగు భాష నేడు నాలుగో స్థానానికి దిగజారిందని విచారం వ్యక్తం చేశారు.

### సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే భాష తెలుగు: శైలజాకిరణ్

మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజాకిరణ్ మాట్లాడుతూ తెలుగు భాష కేవలం సంభాషణ మాత్రమే కాదని... మన సంస్కృతి, వారసత్వాలను ముందుకు తీసుకెళ్లేదే మాతృ భాష అన్నారు. మన కళలను, సంప్రదాయాలను, కుటుంబ బంధాలను, విలువలను కాపాడుతుందన్నారు. వేల సంవత్సరాల సంపదను, కళలను ముమ్ముందుకు తీసుకెళ్లాలన్నారు. అందరూ ఏకతాటిపై నిలిస్తేనే మాతృ భాష నిలుస్తుందన్నారు. అనేక మంది మహనీయులు తమ జీవితాలను అంకితం చేసి తెలుగు సాహిత్యానికి పట్టంకట్టారన్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న మహాకవి గురజాడ సూక్తి నేటికీ సగర్వంగా నిలిచిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ఎన్టీ రామారావు నినదించారన్నారు. తెలుగు భాషకు ప్రాచుర్యం కల్పించేలా రామోజీరావు కృషి చేశారన్నారు. తెలుగు భాష మూలాలు దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ వ్యవహరిస్తూ మాతృభాష గౌరవాన్ని కాపాడాలన్నారు.

### తెలుగు భాష వ్యాప్తికి అపార అవకాశాలు: సతీష్‌రెడ్డి

డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి ప్రసంగిస్తూ... ప్రస్తుత సాంకేతిక యుగంలో తెలుగు భాష వ్యాప్తికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. డిజిటల్ వేదికలు, ఆన్‌లైన్ విద్య, ఈ-పుస్తకాలు, అనువాద సాఫ్ట్‌వేర్ ద్వారా తెలుగును ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. కలిసి పనిచేస్తే తెలుగు భాషను భవిష్యత్తు తరాలకు మరింత బలంగా అందించగలమన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, నృత్యాలు, సంగీతం, జానపద కళలు ప్రపంచానికి తెలుగు వైభవాన్ని తెలియజేస్తున్నాయన్నారు. ఈ మహాసభలు ఆ సంప్రదాయాల ప్రదర్శనకు, సాహిత్య చర్చలకు, పరిశోధనలకు, యువతలో చైతన్యం కలిగించేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలుస్తాయని నమ్ముతున్నానన్నారు. వీటిని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రపంచ తెలుగు సమాజం మరింత ఐక్యంగా, సృజనాత్మకంగా ఎదగాలని ఆకాంక్షించారు.

కిమ్స్ వ్యవస్థాపకుడు, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి చైతన్యరాజు ప్రసంగిస్తూ... ఒకటో తరగతి నుంచి డిగ్రీ వరకు తెలుగు మాధ్యమంలో విద్యనభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాల కల్పనలో పది శాతం రాయితీ కల్పించాలని, ఒకటి నుంచి డిగ్రీ వరకు మాతృ భాషలోనే బోధించాలని తీర్మానించామన్నారు.

కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కె.రవికిరణ్‌వర్మ, కె.శశికిరణ్‌వర్మ, సీఈవో కె.రఘువర్మ, మోహన్‌రాజు, సురేష్, ప్రముఖ సినీ నటుడు సుమన్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, మోకా వెంకట సుబ్బారావు, బోనం సత్తిబాబు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





















# వ్యవసాయానికి 'తానా' ఊతం

## 350 మంది రైతులకు రూ.10లక్షలు విలువైన ఉపకరణాల పంపిణీ

ఉంగుటూరు (చైతన్యరథం): ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గన్నవరం నియోజక వర్గం ఉంగుటూరు మండలం పొనుకుమాడు గ్రామ రైతులకు సహాయంగా 'రైతు కోసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 350 మంది రైతులకు సుమారు రూ.10 లక్షలు విలువైన బ్యాటరీ ఆధారిత వ్యవసాయ స్ప్రేయర్లు, టార్పాలిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కోడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు అభినందనలు తెలిపారు.

రైతులకు అండగా నిలిచి వ్యవసాయ రంగానికి సహకరించాలనే లక్ష్యంతో తానా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పరికరాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు తమ స్వస్థల రైతుల కోసం ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. తానా సేవలను ఆయన ప్రశంసించారు.

తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ... తమ సంస్థ ఎప్పుడూ తెలుగు ప్రజలకు సేవ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. రైతుల శ్రమ దేశానికి పునాది అని పేర్కొంటూ, రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పరికరాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తానా ఎల్లప్పుడూ ముందుంటుందని తానా కోశాధికారి రాజా కసుకుర్తి పేర్కొన్నారు.

'తానా' రైతు కోసం కార్యక్రమంలో పొనుకుమాడు గ్రామ సహకార బ్యాంకు అధ్యక్షుడు సుంకర రాజేష్, గ్రామ మాజీ అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్, గ్రామ పెద్దలు అళ్ళ సత్యనారాయణ, కొంజేటి సాంబశివరావు, ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు 'తానా' అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాటరీ ఆధారిత స్ప్రేయర్లు వ్యవసాయ పనుల్లో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, టార్పాలిన్లు పంటను వర్షం, ఇతర వాతావరణ ప్రభావాల నుంచి రక్షించడంలో సహాయపడతాయని చెప్పారు.





## న్యూజెర్సీలో మార్చి 6న

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఎడిసన్ (న్యూజెర్సీ): యూఎస్ ఈవెంట్స్, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (చీూబూ) సంయుక్తంగా న్యూజెర్సీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నాయి. "మహిళల శక్తి, ధైర్యం, సామర్థ్యాన్ని వేడుక చేసుకుందాం" నినాదంతో మార్చి 6వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆరు గంటల నుంచి ఎడిసన్‌లోని 'రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్' (Royal Albert Palace, 1050 King Georgeµs Post Road, Edison, NJ 08863) వేదికగా కార్యక్రమాలు జరుగుతాయి. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాషన్ షో, డీజే మ్యూజిక్, డ్యాన్స్, మహిళా ప్రముఖుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు, షాపింగ్ మేళా, ఆటలు, రాఫిల్ డ్రా... వంటి అనేక ఆకర్షణలు ఉంటాయి. ఈ కార్యక్రమం ద్వారా 'సేవ్ ద వీవర్స్' సంస్థకు మద్దతు తెలుపుతున్నారు.




టికెట్ వివరాలు: ఒక్కొక్కరికి: $40, పది మంది బృందానికి: $350 (ఆహారం, పానీయాలు కలిపి)

ఈ వేడుక నిర్వహణకు ఉషారాణి చింత నేతృత్వంలోని న్యూజెర్సీ మహిళా బృందం కృషి చేస్తోంది. మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఈవెంట్‌కు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. మరిన్ని వివరాలకు పోస్టర్‌లో ఉన్న ఫోన్ నంబర్లను లేదా క్యూఆర్ కోడ్‌ను సంప్రదించవచ్చు.

## కొలంబస్‌లో మార్చి 21న

# 'టాకో' టేబుల్ టెన్నిస్ టోర్నీ

ఓహియో: సెంట్రల్ ఓహియో తెలుగు సంఘం (టాకో) ఆధ్వర్యంలో క్రీడాభిమానుల కోసం 'టాకో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ 2026' నిర్వహిస్తున్నారు. ఒహియోలోని కొలంబస్ నగరంలో మార్చి 21వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి.


ఈ టోర్నమెంట్‌లో మొత్తం 7 విభాగాల్లో పోటీలు జరుగుతాయి. పురుషులు సింగిల్స్, మహిళలు సింగిల్స్, పురుషులు డబుల్స్, మహిళలు డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల సింగిల్స్ రేటెడ్, పిల్లల విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభ చాటుకోవచ్చు. సభ్యులకు $15, సభ్యులు కాని వారికి $20 రిజిస్ట్రేషన్ ఫీజుగా నిర్ణయించారు.

ఆసక్తి గలవారు https://tinyurl.com/taco2026-TT లింక్ ద్వారా లేదా కరపత్రంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు శ్వేత మన్నె, రాంభద్ర రాజు, సత్య మర్రెలను సంప్రదించవచ్చని టాకో ప్రతినిధులు చెప్పారు.



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ..

# 400కు పైగా విమానాల రద్దు



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పటికీ ఇరాన్, ఇజ్రాయెల్ సహా దేశాలు తమ గగన తలాలను మూసివేశాయి. ఈ నెప్యంలో దేశవ్యాప్తంగా ఆదివారం విదేశీ విమానాలను రద్దు చేసే అవకాశం ఉందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎన్ని విమానాలు రద్దవ్వనున్నాయి. ఎన్ని ఆలస్యమవ్వ నున్నాయనే విషయంపై విమానయాన సంస్థల అధికారులతో చర్చలు బడుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటికి ఫిబ్రవరి 28న 410 దేశీయ విమానాలను రద్దు చేసినట్లు వెల్లడించింది. విమానాల రద్దు నేపథ్యంలో విమానాశ్రయాల్లోని టెర్మినల్స్ వద్ద ప్రయాణీ కులకు సహకారం అందించేందుకు క్రౌడ్ మేనేజ్మెంట్ నిర్వహణకు పలువురు సీనియర్ అధికారులను నియమించినట్లు విమానయాన శాఖ తెలిపింది. ప్రయాణికుల ఫిర్యాదులను నమోదు చేయడానికి తాము ఏర్పాటు చేసిన డిజిటల్ ఫిర్యాదుల పరిష్కార వేదిక ఎయిర్‌సేవకు 216 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. వాటిలో 105 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. ప్రయాణి కుల భద్రత, కార్యాచరణ నిబంధనలను కచ్చితంగా పాటించేలా విమానయాన... సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ వెల్లడించింది. విమానాల మళ్లింపులు, రద్దు నేపథ్యంలో ప్రయాణీకులకు తగిన సదుపాయాలు కల్పించాలని దేశంలోని ప్రధాన సమానాశ్రమాలకు సూచించినట్లు తెలిపింది. మరో వైపు ఆదివారం సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను రద్దు చేసినట్లు దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రకటించింది. వీటిలో లండన్, షికాగో, టొరంటో, న్యూయార్క్, పారిస్ వంటి నగరాలు ఉన్నట్లు తెలిపింది. దోహా నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను రద్దు చేసినట్లు ఖతార్ ఎయిర్‌లైన్స్ ప్రకటన విడుదల చేసింది.

### విదేశీయులకు హోంమంత్రిత్వ శాఖ అడ్వైజరీ

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హోం మంత్రిత్వశాఖ దేశంలోని విదేశీయులకు అడ్వైజరీ జారీ చేసింది. విమానాలు రద్దవుతోన్న నేపథ్యంలో విదేశీయులు సమీపంలోని విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి సహాయం తీసుకో వాలని సూచించింది. భారత్‌లో తమ వీసాలను పొడిగించు కోవడానికి, క్రమబద్ధీకరించుకోవడానికి అవసరమైన సహాయాన్ని అధికారులు అందిస్తారని తెలిపింది.

## ఆ 11 గగనతలాలకు దూరంగా ఉండండి: డీజీసీఏ ఆదేశం



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో విమానయాన సంస్థలకు కేంద్రం కీలక సూచనలు చేసింది. మార్చి 2 వరకు ఆ ప్రాంతంలోని 11 దేశాల గగనతలాలను ఉపయోగించొద్దని డీజీసీఏ తెలిపింది. ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఒమన్, ఇరాక్, జోర్డాన్, కువైట్, ఖతార్‌లు ఈ జాబితాలో ఉన్నాయి. ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైజెట్ తదితర భారత విమానయాన సంస్థలు ఇప్పటికే పశ్చిమాసియా దేశాలకు తమ విమాన సర్వీసులను నిలిపివేశాయి. పశ్చిమాసియాకు విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు విమానయాన సంస్థల ప్రతినిధులు, ఎయిర్‌పోర్టుల నిర్వాహకులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ప్రయాణికుల భద్రత, కార్యకలాపాల కొనసాగింపు తదితర అంశాలపై చర్చించారు. నిబంధనలు పాటిస్తూ.. అవసరమైన చోట విమానాలను దారి మళ్లించడం వంటివి చేయాలని కేంద్రమంత్రి ఆదేశించినట్లు పౌర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# 1986లో కర్నాటకలో ఖమేనీ పర్యటన

**- గుర్తుచేసుకున్న అలీపుర వాసులు**



చిక్‌బళ్లాపుర జిల్లాలోని అలీపుర జనాభా దాదాపు 30 వేలు. వీరిలో ఎక్కువ మంది షియా ముస్లింలు, దీన్ని 'మినీ ఇరాన్'గా అభివర్ణిస్తుంటారు. 1986లో ఖమేనీ భారత్ పర్యటించగా.. ఆ సందర్భంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆయన అలీపురను సందర్శించారు. స్థానిక ప్రజలతో పాటు మత పెద్దలతో ముచ్చటించారు. ఆ తర్వాత ఆయన గౌరవార్థంగా స్థానికంగా ఓ ఆసుపత్రిని నిర్మించారు. ఇలా ఇరాన్‌తో ఈ గ్రామానికి బలమైన సాంస్కృతిక సంబంధాలు ఏర్పడ్డాయని స్థానికులు పేర్కొన్నారు. అనేక కుటుంబాలు ఉన్నత చదువుల కోసం ఇరాన్ వెళ్లడంతో పాటు కొందరు అక్కడే ఉద్యోగాలు చేస్తూ స్థిరపడినట్లు తెలిపారు. తాజాగా అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ ఖమేనీ మృతిచెందారనే వార్తతో అలీపురవాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకున్నారు. సంఘీభావంగా గ్రామంలో మూడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించారు. దుకాణాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. అన్ని రకాల వేడుకలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని ప్రకటించారు. భారత పర్యటన సందర్భంగా ఖమేనీ కాశ్మీర్‌లోనూ పర్యటించారు. శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. 15 నిమిషాల ప్రసంగం స్థానిక ముస్లిం వర్గాల్లో కీలక మార్పు తెచ్చిందని ఆ వర్గ ప్రజలు విశ్వసిస్తారు. ఖమేనీ భారత్లో పర్యటించేనాటికి ఇంకా ఇరాన్ పాలనా బాధ్యతలు స్వీకరించలేదు. అయితే 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ టెహ్రాన్ పర్యటన సందర్భంగా తన భారత పర్యటన గురించి సుప్రీం లీడర్ ఖమేనీ గుర్తు చేసుకున్నట్లు సమాచారం.

## ట్రయల్ కోర్టు తీర్పు రద్దు చేయండి

◆ **ఢిల్లీ హైకోర్టులో సీబీఐ అప్పీలు**

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు తీర్పు పూర్తిగా చట్టవిరుద్ధమని, వితండవాదంతో కూడుకున్నదని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. నిందితులకు వ్యతిరేకంగా తాము సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించింది. అసలు విచారణ ప్రారంభం కాకముందే న్యాయాధికారి ఒక మినీ ట్రయల్ నిర్వహించి నిందితులకు క్లీన్‌చిట్ ఇచ్చారని అభ్యంతరం వ్యక్తం చేసింది. నిందితులు చేసిన నేరాన్ని స్పష్టంగా చూపే సాక్ష్యాధారాలను కోర్టు పక్కనపెట్టిందని, న్యాయస్థానం ఉత్తర్వుల్లో ప్రాథమికంగానే అనేక లోపాలు కనిపిస్తున్నాయని, ముఖం చూస్తేనే తెలిసే తప్పుల వలే తీర్పు ఉందని సీబీఐ విమర్శించింది. ఎక్సైజ్ కుంభకోణంలో నిందితుల పాత్రపై తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని, వాటిని విస్మరించడం న్యాయ విరుద్ధమని పేర్కొంటూ దిగువ కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరింది. సీబీఐ పిటిషన్‌పై మార్చి9న విచారణ జరిగే అవకాశముంది.



## నేల కనిపించకే విమాన ప్రమాదం

**ఏఏఐబీ ప్రాథమిక దర్యాప్తు నివేదిక**

న్యూఢిల్లీ: విమానం నుంచి రన్ వే సరిగ్గా కనిపించకపోవడమే మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలింది. జనవరి 28న జరిగిన ఈ విమాన ప్రమా దంలో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ సహా నలుగురు మరణించిన విషయం విదితమే. ఇందుకు సంబంధించిన ప్రాథమిక దర్యాప్తు నివేదికను విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) విడుదల చేసింది. విజిబిలిటీ సాధారణ స్థాయి కన్నా తక్కువగా ఉండడమే ప్రమాదానికి కారణమని తెలిపింది. రన్‌వేపై రంగుతో రాసిన గీతలు చెరిగిపోవడం, కంకర రాళ్లు తేలడం వల్ల కూడా పైలెట్‌కు ఇబ్బందులు తెచ్చి పెట్టి ఉంటాయని అభిప్రాయపడింది. విజిబిలిటీ మార్కర్లు కనీసం 5,000 మీటర్లు (5 కి.మీ.) మేర కనిపించాల్సి ఉండాల్సి ఉండగా, ఆ రోజున 3,000 మీటర్ల వరకే ఉన్నట్టు బారామతిలోని టవర్ నుంచి పైలట్‌కు సమాచారం అందింది. రన్‌వేపై 2016లో తారు పూయడం వంటి రీ-కార్పెటింగ్ పనులు చేయగా..ఆ తరువాత మళ్లీ చేయలేదు. రంగులతో రాసిన గుర్తులు చెరిగి కంకరరాళ్లు తేలినట్టు నిర్ధారించింది.

# నాగపూర్ పేలుడు..17 మంది మృతి

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. నాగ్‌పూర్‌లోని కటోల్ ప్రాంతంలో పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్బీఎల్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన పరిశ్రమలో డిటోనేటర్లు, కాస్ట్ బూస్టర్లు, భూకంప పేలుడు పదార్థాలు తయారు చేస్తారని తెలుస్తోంది. ఎస్బీఎల్‌లోని ఓ యూనిట్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ సమయంలో 20 మందికి పైగా ఉద్యోగులు వివిధ యూనిట్లలో పనిచేస్తున్నారు. ఈ పరిశ్రమలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో 17 మంది మరణించారు. ఈ ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలను కలిగించింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు,



పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతు న్నారు.

**మరికొందరి పరిస్థితి విషమం..**

పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో 12 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. వీరిలో మరికొం దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి ఈ పరిశ్రమ గోడౌన్ పూర్తిగా నేలమట్టమైంది. ఈ ప్రమాదం ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇతర భవనాలు కూడా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాలు గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈ గోడౌన్‌లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ మొత్తంలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడంతోనే ప్రమాద తీవ్రత పెరిగిందని సమాచారం.

# తొలి టార్గెట్టే.. ఖమేనీ!

## సుప్రీం భేటీపై ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ పక్కా ఇన్ఫర్మేషన్



ఇరాన్ అగ్రనేత ఖమేనీ కదలికలు.. షెడ్యూల్ పక్కాగా అమెరికా వద్ద ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో ఆయనే లక్ష్యంగా చేసుకొని అమెరికా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని మొదలు పెట్టింది. శనివారం ఖమేనీ తన కీలక సలహాదారులైన షాంఖానీ, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీతో భేటీ అయ్యారు. ఈ సమావేశ సమాచారమే దాడులు చేసేలా అమెరికాను పురిగొల్పింది. నిఘా సంస్థ సీఐఏ కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సమన్వయంతో ఖమేనీ కదలికలపై నిఘా ఉంచింది. ఖమేనీ పాలన భవనాల్లో ఒకచోట ఈ భేటీ జరగనున్నట్టు గుర్తించారు. దీంతో అక్కడే దాడిచేయాలని అమెరికా, ఇజ్రాయెల్ భావించాయి. కాకపోతే ఆ భవన ప్రాంగణాల్లో ఎక్కడ ఖమేనీ ఉన్నారో ఆ దేశాల వద్ద కచ్చితమైన సమాచారం లేదు. ఖమేనీ భేటీ కూడా శనివారం సాయంత్రం జరగాల్సి ఉన్నట్టు సమాచారమున్నా.. తర్వాత దాని షెడ్యూల్ ఉదయానికి మారినట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో దాడి సన్నాహాలను వేగవంతం చేశాయి.

**ఖమేనీ నివాసంపై 30 బాంబులు..**

ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ నివాస కాంప్లెక్స్ (లీడర్షిప్ హౌస్), సమీపంలో ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు 30 బాంబులతో దాడి చేసినట్టు వాలేట్ జర్నల్ కథనంలో పేర్కొంది. ఇరాన్ సైనిక, పౌర నాయకత్వాలు సంయుక్త సమావేశం నిర్వహిస్తే దాడి చేసేందుకు అమెరికా నిఘా సంస్థ కాచుకొని కూర్చొంది. ఇలాంటివి మూడు భేటీలు శనివారం జరగనున్నట్టు వాటికి ఉప్పందింది. వీటిల్లో ఖమేనీ లొకేషన్ కూడా కచ్చితంగా తెలిసింది. దీంతో తొలివిడతలోనే అమెరికా –ఇజ్రాయెల్ దళాలు ఆ ప్రాంతంపై విరుచుకుపడ్డాయి. అధ్యక్షుడు మసూద్ పెజష్కియాను కూడా లక్ష్యంగా చేసుకొన్నా.. ఆయన ప్రాణాలతో బయటపడ్డారు.

**ఈ దాడులు ఆంథ్రోపిక్ ఏఐ..**

ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐని వాడినట్లు వాల్ట్ కథనంలో పేర్కొంది. అనంతరం ఈ కంపెనీ టూల్స్‌ను ఫెడరల్ ఏజెన్సీల వినియోగంపై దశలవారీగా నిషేధం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకొన్నట్టు తెలుస్తోంది. అయినా ఇంటెలిజెన్స్ అసిస్టెన్స్, లక్ష్యాలను గుర్తించడం, యుద్ధక్షేత్ర పరిస్థితులను అంచనావేయడంవంటి సేవలకు పెంటగాన్ వినియోగించింది. ఇప్పటికే పాలంటైర్, అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిపి ఆంథ్రోపిక్ అమెరికా సైన్యానికి సేవలు అందిస్తోంది. అయితే.. అమెరికా రక్షణశాఖతో విభేదాల కారణంగా ఇటీవల ఆంథ్రోపిక్‌ను ఫెడరల్ ఏజెన్సీల్లో వాడకంపై నిషేధం విధించారు. వెనెజువెలా అధినేత మదురోను అదుపులోకి తీసుకొనేవేళ కూడా ఆంథ్రోపిక్‌ను వాడినట్టు తెలుస్తోంది. ఓపెన్ ఏఐ, గూగుల్, ఎక్స్ఐ కృత్రిమ మేధ సేవలను కూడా అమెరికా వాడుతోంది.

**తోమహాక్ క్షిపణలు.. ఆత్మాహుతి డ్రోన్లు..**

అమెరికా తన అత్యాధునిక ఆయుధాలను ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో వాడినట్టు ఆ దేశ వార్ సెక్రటరీ పీట్ హెగ్సెత్ వెల్లడించారు. అమెరికా వాడిన వాటిల్లో స్టెల్ జెట్లు కూడా ఉన్నాయి. ఈ దాడిలో తొలిసారి చౌకబారు వన్వే డ్రోన్లను అమెరికా రంగంలోకి దించడం గమనార్హం. ఇప్పటి వరకు ఇరాన్ ఈ తరహా డ్రోన్లను వాడుతూ వస్తోంది.

ఇరాన్ చుట్టుపక్కల స్థావరాలనుంచి అమెరికా హిమార్స్ రాకెట్లను కూడా ప్రయోగించింది. సుదూరాల నుంచే లక్ష్యాలను ఛేదించే ఆయుధాలను కూడా రంగంలోకి దించినట్టు కథనాలు వెలువడుతున్నాయి. అమెరికాలోని అరిజోనా ఫీనిక్స్ కేంద్రంగా పనిచేసే స్పెక్ట్రెవర్క్స్ తయారు చేసిన లుకాస్ (లోకాస్ట్ అన్ మ్యాన్డ్ అటాక్ సిస్టమ్)ను ఈ దాడి కోసం రంగంలోకి దించారు. వీటి ఒక్కోదాని విలువ 35,000 డాలర్లు మాత్రమే. సెంట్‌కామ్ వీటి ఫొటోలను షేర్ చేసింది. సదరు కంపెనీ మాత్రం వీటి వినియోగంపై స్పందించలేదు. ఇక అమెరికా నమ్మకమైన ఆయుధం తోమహాక్ క్షిపణులను కూడా దాడుల్లో వాడారు. ఒక్కో క్షిపణి ఖరీదు 1.3 మిలియన్ డాలర్లు.

## భగ్గుమన్న హర్మూజ్!

### భారతీయులున్న నౌకపై ఇరాన్ దాడులు



అంతర్జాతీయ చమురు రవాణాకు జీవనాడివంటి హర్మూజ్ జలసంధి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతితో భగ్గుమంది. ఈ కీలక చమురు మార్గాన్ని మూసివేస్తున్నట్టు టెహ్రాన్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఓ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకొని దాడిచేసింది. పలావు దేశ పతాకంతో వస్తున్న స్కైలైట్ చమురు ట్యాంకర్‌పై ఆదివారం ఒమన్‌లోని ముసాండమ్ ద్వీపకల్పం వద్ద ఖసాబ్ పోర్టువద్ద ఇరాన్ దాడి చేసింది. ఆ సమయంలో నౌకలో మొత్తం 20మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 15 మంది భారతీయులు. మిగిలిన వారు ఇరాన్ జాతీయులు. దాడిలో నలుగురు గాయపడ్డారని ఒమన్ వెల్లడించింది.

అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్‌మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదేనని చెబుతున్నాయి. రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదోవంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒకవంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

**భారత్‌పై తీవ్ర ప్రభావం**

మన దేశం దిగుమతి చేసుకొనే ఎల్ఎన్‌జీలో సగానికిపైగా ఈ హర్మూజ్ మీదుగానే రావాల్సి ఉంది. ఇక రోజువారీ 55 లక్షల పీపాల చమురును భారత్ ఈ మార్గం నుంచి దిగుమతి చేసుకొంటోంది. ఇది భారత చమురు అవసరాల్లో 40శాతానికి సమానం. గత రెండు నెలల్లో ఇది 50శాతానికి చేరింది. హర్మూజ్‌లో ఇబ్బందులు ప్రపంచ చమురు మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి.

1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధ ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి.

## కొత్త లీడర్ అయతొల్లా

### మధ్యంతర సుప్రీంగా ప్రకటించుకున్న ఇరాన్



ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా అయతొల్లా అలీరెజా అరాఫీ నియామకమయ్యారు. ఈమేరకు ఇరాన్ నాయకత్వం ఆయన పేరును ఇరాన్ మధ్యంతర సుప్రీం లీడర్‌గా ప్రతిపాదించింది. ఆయన స్థానికంగా సీనియర్ మత గురువుగానేకాకుండా, గతంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇరాన్ నిర్ణయం తీసుకుంది. అయతొల్లా అరాఫీని మధ్యంతర అధినేతగా నియమించింది. ప్రస్తుతం ఇరాన్‌ను అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్, చీఫ్ జస్టిస్ ఘోలాంహోస్సేన్ మోసేన్ ఆధ్వర్యంలోని కౌన్సిల్ నడిపిస్తోంది. వీరే అరాఫీని సుప్రీం లీడర్‌గా నియమించారు. అరాఫీ బాధ్యతలు, విధుల్ని ఈ కౌన్సిల్ పర్యవేక్షిస్తుంది. అసెంబ్లీ సమావేశమై, ఖమేనీ వారసుడిని ఎన్నుకునేవరకు అరాఫీ నియామకం చెల్లుతుంది. 1959లో జన్మించిన అయతొల్లా అలీరెజా అరాఫీ ఇరాన్‌లో కీలక నేతగా ఉన్నారు. ఆయన మత గురువుగానే కాకుండా గార్డియన్ కౌన్సిల్, అసెంబ్లీ నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ ఇస్లామిక్ సెమినరీస్‌కు నాయకత్వం వహించారు. విద్యావంతుడు. అరబిక్, ఇంగ్లీష్ మాట్లాడగలడు. సాంకేతిక అంశాలపైనా ఆయనకు అవగాహన ఉంది. దీంతో ఆయన అయితేనే ప్రస్తుతం ఇరాన్‌ను నడిపించగలరని నాయకత్వం నమ్మింది. ఇకపై అరాఫీ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపడుతారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు చేపట్టిన మొదటి మత గురువు కూడా ఆయనే.

**ఇరాన్ ప్రతీకారదాడులు..**

ఒకవైపు ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండగానే.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది. రెండు రోజుల క్రితం అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేసింది మొదలు ఇప్పటిదాకా ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం మరోసారి మధ్యప్రాచ్య దేశాలైన దుబాయ్, అబుదాబి, దోహా, మనామా దేశాలపై ఇరాన్ మిస్సైల్స్ వర్షం కురిపించింది. ఇరాన్ దాడులతో దుబాయ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ శబ్దాలు వినిపించాయి. అబుదాబిలో కూడా పెద్దపెద్ద పేలుళ్లు సంభవించాయి. మనామాలో సైరన్‌ల మోత మోగింది. ఖతార్ రాజధానిలో కూడా భారీ పేలుడు సంభవించింది. గత రెండు రోజులనుంచి వరుసగా ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తోంది.

## 'ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనే'



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ సంతాపం ప్రకటించారు. అంతర్జాతీయ చట్టాలు, నైతిక విలువలను.. అమెరికా, ఇజ్రాయెల్ ఉల్లంఘించాయని ఆక్షేపించారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాకు రాసిన లేఖలో పుతిన్ ఈమేరకు పేర్కొన్నట్టు రష్యన్ మీడియా తెలిపింది. మరోవైపు.. ఇరాన్ అణ్వాయుధాల తయారీని నిలిపివేయాలని జపాన్ సూచించింది. అమెరికా, ఇరాన్‌లు చర్చలు కొనసాగించాలని తెలిపింది. ప్రస్తుత పరిణామాలతో పశ్చిమాసియా గందరగోళంలోకి జారిపోయే ప్రమాదం ఉందని ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎలిసి ఆందోళన వ్యక్తం చేశారు. తమ దేశంపైకి దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్లు అడ్డుకుంటున్నట్లు కువైట్, ఖతర్, బహ్రెయిన్లు వెల్లడించాయి. యూఏఈలోని అబుధాబీలో డ్రోన్ శకలాలు పడి ఓ మహిళ, ఆమె బిడ్డకు స్వల్ప గాయాలయ్యాయి. గల్ఫ్ దేశాలపై దాడులతో ఇరాన్ తప్పుడు లక్ష్యాలను ఎంచుకుందని యూఏఈ అధ్యక్షుడి సలహాదారుడు అన్వర్ వ్యాఖ్యానించారు. పొరుగు దేశాలతో యుద్ధం తగదన్నారు.

## 'మంచి సమయం మించిన దొరకదు'



ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇరానీయులను ఉద్దేశించి వీడియో విడుదల చేశారు. ఇరాన్‌లోని నిరంకుశ పాలనను సవాల్ చేయడానికి దేశంలో అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. పాలకవర్గాన్ని గద్దె దించడానికి ఇదే సరైన సమయమన్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని.. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ పాలకవర్గాన్ని తాము బలహీనం చేస్తున్నామని, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాబోయే రోజుల్లో ఇరాన్‌లోని అనేక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామనీ హెచ్చరించారు. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకొని.. భారీఎత్తున వీధుల్లోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ దేశాన్ని, భవిష్యత్తును పునర్నిర్మించుకోవడానికి వచ్చిన అవకాశాన్ని ఇరాన్ ప్రజలు వదులుకోరని నమ్ముతున్నట్టు తెలిపారు.

**మీ ప్రవర్తనే ఒంటరి చేసింది: యూఏఈ అధ్యక్షుడు**

తమ దేశంపై ఇరాన్ దాడులకు పాల్పడడాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ తీవ్రంగా ఖండించారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దురాక్రమణ తప్పని.. అటువంటి ప్రవర్తనే ఇరాన్‌ను క్లిష్టమైన సమయంలో ఒంటరి చేసిందన్నారు. ఇకనైనా పొరుగువారితో స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇరాన్ పాలకులకు హితవు పలికారు.

## భీకరశక్తితో దాడులు: ట్రంప్



పశ్చిమాసియాలోని తమ స్థావరాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. "అమెరికాపై అత్యంత తీవ్రస్థాయిలో దాడులు చేస్తామని ఇరాన్ నేడు ప్రకటించింది. మేము ఆ దేశంపై ఎన్నడూ చూడనంత శక్తితో విరుచుపడతాము. ఏమీ చేయకుండా మౌనంగా ఉండటం ఇరాన్‌కు ఉత్తమం. ఒకవేళ వారు ఏమైనా చేస్తే.. వారు గతంలో కనీవినీ ఎరుగని శక్తితో దాడి చేస్తాం. ఈ విషయంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. తమ అగ్రనేత ఖమేనీపై దాడికి తీవ్రస్థాయిలో ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ ప్రకటించింది. అమెరికా స్థావరాలపై ఏ క్షణమైనా భయానక దాడులు జరగొచ్చని పేర్కొంది. మరోవైపు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజష్కియాన్ స్పందిస్తూ.. అమెరికా అత్యంత తీవ్రమైన నేరం చేసిందని, దీనికి ప్రతీకారం తప్పదని హెచ్చరించారు. "జవాబుదారీతనం లేకుండా అతిపెద్ద నేరం మిగలదు. షియా, ఇస్లామిక్ చరిత్రలో ఇది మరో అత్యంత కీలక మలుపుగా ఉంటుంది" అని వెల్లడించారు.



# శాంసన్ బాదుడు.. సెమీస్‌కు భారత్

## - ఉత్కంఠ పోరులో వెస్టిండీస్‌పై విజయం



కోల్‌కతా: టీ20 ప్రపంచ కప్ 2026లో టీమ్ ఇండియా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. వెస్టిండీస్‌తో జరిగిన ఆఖరి సూపర్ –8 మ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన 196 పరుగుల టార్గెట్‌ను టీమిండియా 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సంజు శాంసన్ (97: 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తిలక్ వర్మ (27), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17), అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) పరుగులు చేశారు. వెస్టిండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 2, జేసన్ హోల్డర్ 2, అకీల్ హోస్సేన్ ఒక వికెట్ పడగొట్టారు. వాంఖడేలో మార్చి 5న రెండో సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40), జాసన్ హోల్డర్ (37), రోవ్మాన్ పావెల్ (34), పై హోప్ (32), షిమ్రోన్ హెట్‌మెయిర్ (27), షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (14) దూకుడుగానే బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 2.. హార్దిక్, వరుణ్ తలో వికెట్ తీశారు.

# మూడో వన్డేలోనూ భారత్ ఓటమి

**- కెప్టెన్ హీలీ, కీపర్ మూనీ సెంచరీలు**

**- 3-0తో ఆసీస్ క్లీన్ స్వీప్**



ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్‌ను ఘనంగా దక్కించుకున్న భారత మహిళా జట్టు.. వన్డే సిరీస్‌లో తీవ్రంగా విఫలమైంది. ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచి ఆసీస్ 3–0 తేడాతో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది.హోబర్ట్ వేదికగా టీమిండియాతో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో కంగారూలు 185 పరుగుల భారీ తేడాతో ఘన విజ యం సాధించారు. 409 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత మహిళలు.. 45.1 ఓవర్లలో 224 పరుగులకే కుప్ప కూలారు. స్నేహ్ రాణా(44), జెమీమా రోడ్రిగ్స్(42) పర్వాలేదని పించారు. మిగతా బ్యాటర్లంతా తీవ్రంగా విఫలమయ్యారు. ప్రతీకా రావల్(27), స్మృతి మంధాన(0), హర్మన్ ప్రీత్(25), హర్లీన్ డియోల్(14), దీప్తి శర్మ(29), రిచా ఘోష్(18), కాష్వీ గౌతమ్ (0), శ్రీచరణి(11) నిరాశపర్చారు. ఆసీస్ బౌలర్ల ధాటికి వరుసగా పెవిలియన్‌కు చేరారు. ఆసీస్ బౌలర్లలో అలానా కింగ్ 4 వికెట్లతో చెలరేగింది. జార్జియా వారేహం 2, కేరీ, సదర్లాండ్, ఆష్లీ గార్డ్‌నర్ తలొక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ జట్టు విధ్వంసం సృష్టించింది. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఏకంగా 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ అలీసా హీలీ(158), వికెట్ కీపర్ బెత్ మూనీ(106) సెంచరీలతో చెలరేగారు. జార్జియా వాల్(62) హాఫ్ సెంచరీ చేసింది. వికెట్లు తీయడానికి భారత బౌలర్లు తీవ్రంగా చెమటోడ్చారు. శ్రీచరణి 2, స్నేహ్ రాణా 2, రేణుకా సింగ్, కాష్వీ, దీప్తి శర్మ తలొక వికెట్ పడగొట్టారు.

# జింబాబ్వేపై దక్షిణాఫ్రికా ఘనవిజయం


టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో భాగంగా అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జింబాబ్వే–దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఘన విజయం సాధించిం ది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది. సౌతా ఫ్రికాకు 154 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. కెప్టెన్ సికందర్ రజా(73; 43 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఇండియాపై సెంచరీ చేసిన బెన్నెట్(15) విఫలమయ్యాడు. మదండే(26) పర్వాలేదనిపించాడు. మారుమ ణి(7), మైయర్స్(11), బర్ల్(5), మున్యోంగ(2), ఎవాన్స్(8) నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో మఫాకా 2, బోష్ 2, లిండే, లుంగి ఎంగిడి, అన్రిచ్ తలొక వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో డెవాల్డ్ బ్రెవిస్ 18 బంతుల్లో 42 పరుగులు చేశాడు.



**అమెరికా, ఇరాన్ యుద్ధం..**

# పాక్ క్రికెట్ జట్టుకు భారీ నష్టం

**ఇంగ్లండ్-ఏ జట్టుతో సిరీస్ రద్దు**



అమెరికా, ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం కమాండ్ అయ తుల్లా అలీ ఖమేనీ మృతిచెందారు. ఈ యుద్ధ ప్రభావం అనేక వస్తువులు, క్రూడాయిల్ వంటి వాటి ధరలపై ప్రభావం చూపింది. తాజాగా క్రికెట్ ప్రపంచంపై కూడా యూఎస్–ఇరాన్ యుద్ధ ప్రభావం పడింది. అమెరికా, ఇరాన్ యుద్ధంలో నష్టపోయిన తొలి క్రికెట్ జట్టుగా పాకిస్థాన్ నిలిచింది. అమెరికా–ఇరాన్ యుద్దం కారణంగా పాకిస్థాన్ షాహీన్స్‌తో (ఏ జట్టు) జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ లయన్స్ (ఏ జట్టు) రద్దు చేసుకుంది. ఈ సిరీస్ యూఏఈలోని అబుదాబీ వేదికగా జరు గుతుంది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ .. యూఎస్‌ఏ ఎయి ర్‌బేస్‌ల్లో ఒకటైన అబుదాబీని టార్గెట్ చేసింది. ఇరాన్ క్షిపణులతో అబుదాబీపై విరుచుకు పడుతుంది. శక్తివంతమైన బాలిస్టిక్ మిసైళ్ల తో దాడులతో అబుదాబీ అట్టుడికిపోతుంది. అక్కడే ఇంగ్లండ్ లయన్స్ జట్టు, వారి సపోర్ట్ స్టాఫ్ చిక్కుకుపోయారు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11 గంటలకు ఇంగ్లండ్ లయన్స్, పాకిస్థాన్ షాహీన్స్ మధ్య అనధికారిక రెండో వన్డే జరగా ల్సి ఉండింది. అయితే భద్రతా కారణాల వల్ల ఈ మ్యాచ్‌తో పాటు మిగతా సిరీస్ మొత్తాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. జట్టు భద్రత తమ తొలి ప్రాధాన్యమని, అబుదాబీ పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నామని ఈసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా, ఇంగ్లండ్ లయన్స్, పాకిస్థా న్ షాహీన్స్ మధ్య అనధికారికంగా 3 టీ20లు, 5 వన్డే మ్యాచ్‌ల షెడ్యూలైంది. వీటిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అబుదాబీ వేదికగా నిర్వహిస్తుంది. ఈ క్రమంలో తొలుత టీ20లు జరగగా.. ఇంగ్లండ్ 3–0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అలానే 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 27న జరిగిన తొలి వన్డేలోనూ ఇంగ్లండే విజయం సాధించింది. ఇవాళ జరగాల్సిన రెండో వన్డేతో పాటు 3, 4, 5 వన్డేలు మార్చి 4, 6, 9 తేదీల్లో జరగాల్సి ఉంది. అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా ఈ సిరీస్ రద్దైంది. దీంతో పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక నష్టం జరుగుతుందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# శ్రీలంక జట్టు ఓటమి..

**కోచ్ పదవికి జయసూర్య రాజీనామా**



టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఓటమితో శ్రీలంక ప్రస్థానం ముగిసింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోరాడి ఓడింది. అయితే సొంతగడ్డపై టోర్నీ జరుగుతున్నా కనీసం సెమీఫైనల్‌కు కూడా చేరలేకపోవడంతో ఆ దేశ క్రికెట్ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో లంక క్రికెట్‌లో పెను భూకంపం సంభవించింది. జట్టు హెడ్ కోచ్, దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. పాకిస్థాన్ చేతిలో ఓడి.. టోర్నీ నుంచి నిష్క్రమించిన కొన్ని గంట ల్లోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జయ సూర్య మాట్లాడుతూ 'శ్రీలంక జట్టు కోచ్‌గా నా కాంట్రాక్ట్ జూన్ 2026 వరకు ఉన్నప్పటికీ దానిని కొనసాగించే ఉద్దేశం లేదు. జట్టు బాధ్యతలను మరొకరికి అప్పగించాల్సిన సమయం వచ్చిం దని నేను భావిస్తున్నాను' అని తెలిపాడు. వరల్డ్ కప్ 2026లో శ్రీలంక జట్టు ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయకపోవడంతో నైతిక బాధ్యత వహిస్తూ ఆయన తప్పుకున్నారని సమాచారం. అయితే మార్చి 13 నుంచి షార్జాలో ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే సిరీస్ లో మాత్రం ఆయన జట్టుతో కలిసి ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే జయసూర్య రాజీనామా ప్రకటన శ్రీలంక క్రికెట్ బోర్డుకు ముందస్తు సమాచారం లేకుండానే వెలువడటం ఇక్కడ కొస మెరుపు. వాస్తవానికి జయసూర్య కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొత్తలో శ్రీలంక జట్టు అద్భుత విజయాలను అందుకుం ది. 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత ఆయన శ్రీలంక కోచ్‌గా పగ్గాలు చేపట్టారు. ఆయన ఆధ్వర్యంలోని లంక జట్టు ఆగస్టులో టీమిండియాపై 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ గెలిచింది. అలాగే ఇంగ్లాండ్‌లో ఓవల్ టెస్టు గెలవడం, న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేయడం వంటి విజయాలతో లంక క్రికెట్‌కు పూర్వ వైభవం వస్తుందని అందరూ భావించారు. కానీ ఈ టీ20 వరల్డ్ కప్‌లో స్వదేశీ పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడంలో జట్టు విఫలమైంది. కీలక మ్యాచ్‌లలో తడబడటం సెమీస్ అవకాశా లను దెబ్బతీసింది. శ్రీలంక క్రికెట్ బోరు ఇప్పుడు కొత్త కోచ్ కోసం వేట ప్రారంభించాల్సి ఉంది. మొత్తంగా జయసూర్య వంటి దిగ్గజం తప్పుకోవడం ఆ జట్టుపై తీవ్ర ప్రభావం చూపు తుందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# హాయ్ చెప్పి ఆశ పెట్టకు..
# బాయ్ చెప్పి బాధ పెట్టకు..

చైతన్య రథం సినిమా

సోమవారం 2 మార్చి 2026




ప్రస్తుతం పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ చేస్తున్న 'స్పిరిట్' కోసం చూస్తున్న ఫ్యాన్స్ పరిస్థితి దాదాపు ఇదేనని చెప్పాలి. ప్రభాస్‌నుంచి వస్తున్న అన్ని సినిమాల్లో దీనిపై నెక్స్ట్ లెవెల్ హైప్ ఉంది. సినిమా విషయంలో అందరికీ అత్యంత ఎక్కువగా ఎగ్జైట్ చేసిన అంశం ఏదన్నా ఉందీ అంటే అది కొరియన్ బాలయ్య డాన్ లీ కూడా ఉండటం.

సినిమా పాన్ ఇండియా భాషలతోపాటుగా ఆసియన్ భాషలు జాపనీస్, కొరియన్ భాషల్లోనూ మొదట అనౌన్స్ చేసిన తర్వాత నెమ్మదిగా డాన్ లీ ప్రెజెన్స్ కోసం టాక్ రావడంతో ప్రాజెక్ట్ సెన్సేషనల్ హైప్‌ని సెట్ చేసుకుంది. దీంతో ఇలాంటి మ్యాడ్ కాంబినేషన్‌లో సినిమా కోసం ఒక్క అభిమానులే కాకుండా ఇండియన్ ఆడియెన్స్ సైతం ఎగ్జైట్ అయ్యారు.

ఇక తర్వాత డాన్ లీ.. ప్రభాస్ సలార్ సినిమా కోసం పోస్ట్ చేయడం మన తెలుగు సినిమా నటులు కూడా డాన్‌లీని కలవడం వంటివి ఆడియెన్స్‌లో ఆశలు పెంచేశాయి. ఇలా ఒక వెంట్రుకవాసి దూరంలో ఈ నటుడు టాలీవుడ్ ఎంట్రీ ఉంటుంది అని అంతా ఫిక్స్ అయ్యిపోయారు. పైగా సందీప్ రెడ్డి వంగ కూడా డాన్ లీ ప్రస్తావనపై ఖండించకపోవడం ఆశలకు మరింత బలాన్ని చేకూర్చింది. కానీ లేటెస్ట్‌గా విలన్ రోల్‌లో వివేక్ ఓబెరాయ్‌ని అనౌన్స్ చేయడంతో.. పెట్టిన ఆశలన్నీ వెనక్కి లాక్కొని బాధపెట్టినంత పనైంది. అసలు ఇన్ని రోజులూ ఇచ్చిన హైప్‌కి ఆ అప్డేట్‌కి పొంతన లేకపోయేసరికి డాన్ లీ ఉన్నాడో లేదో అనేది ఒక క్లారిటీ ఇచ్చేయాలని ఫ్యాన్స్ గట్టిగా కోరుతున్నారు. మరి మేకర్స్ దీనిపై ఏమన్నా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సిందే.




## తారక్ కోసం స్పెషల్ వెపన్?

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "డ్రాగన్" (పరిశీలనలో ఉన్న టైటిల్). దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఎన్టీఆర్‌ని మాత్రం ప్రశాంత్ నీల్ ఊహించని లెవెల్లో ప్రెజెంట్ చేస్తుండగా చిన్న లీక్ కూడా తనపై బయటకి రానివ్వలేదు. తారక్, నీల్ కాంబినేషన్ అంటే హైప్ ఎలా ఉంటుందో అందుకు తగ్గ అవుట్‌పుట్‌తోనే మేకర్స్ సిద్ధం చేస్తుండగా.. ఓ క్రేజీ రూమర్ ఇప్పుడు సినిమాపై ముఖ్యంగా ఎన్టీఆర్ విషయంలో వినిపిస్తుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ చేతిలో ఒక ప్రత్యేకమైన ఆయుధం ఉంటుందట. అంటే గతంలో తన సినిమాల్లో సింహాద్రి, సాంబలాంటి వాటిలో కనిపించిన ఆయుధం లాంటిది నీల్ మ్యాన్ ఆఫ్ మాసెస్ కోసం కూడా ఒకటి డిజైన్ చేయించినట్టు తెలుస్తుంది. మరి ఇది ఎంతవరకు నిజమనేది వేచి చూడాల్సిందే. ఈ సినిమాలో కూడా రక్తపాతం భారీస్థాయిలోనే ఉంటుందని టాక్ ఉంది. సో ఈ క్రేజీ టాక్‌పై ఓ క్లారిటీ వస్తేగానీ.. ఓ డెసిషన్‌కు రాలేం.

## ప్రామిసింగ్ ఫన్‌తో రాకాస




టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ 'రాకాస'. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ ఫన్ కం హారర్ థ్రిల్లర్‌నుంచి మేకర్స్ ఇప్పుడు టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్ మాత్రం ఒక స్యూర్ షాట్ ఫన్ హారర్ థ్రిల్లర్‌ని ప్రామిస్ చేస్తుంది. ఒక ఊరిలో సీరియస్ నోట్‌తో మొదలైన ఈ టీజర్‌లో కంటెంట్‌తో ప్రొడక్షన్ వాల్యూస్ కూడా ఆశ్చర్యపరిచే రీతిలో ఉన్నాయని చెప్పవచ్చు.

సెట్ వర్క్స్ కానీ విజువల్స్ ఎఫెక్ట్స్ ఇందులో మరింత ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇక వీటితోపాటుగా సంగీత్ శోభన్ ఎంటర్ అయ్యాక ఫన్ మోడ్‌లోకి టీజర్ మారడం మంచి హారర్ ఎలిమెంట్స్‌తో పాటుగా సూపర్ ఫన్‌ని కూడా అందిస్తుందని అర్థం అవుతుంది. అలాగే తర్వాత రెండూ మిక్స్ చేసిన హారర్ కామెడీతో మరో ప్రామిసింగ్ సినిమా మన టాలీవుడ్ నుంచి రాబోతుంది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా నిహారిక కొణిదెల, జీ స్టూడియోస్ సినిమాని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రోళ్ళు' తర్వాత నిహారిక తన బ్యానర్‌లో మరో హిట్ కొట్టేలానే కనిపిస్తుంది. ఇక ఈ కామెడీ థ్రిల్లర్ ఏప్రిల్ 3న థియేటర్స్‌లో రిలీజ్‌కి రాబోతుంది.

## చరణ్.. డబ్బింగ్ ట్రీట్

రాంచరణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ పెద్ది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు.

స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంనుంచి ఇప్పటికే విడుదల చేసిన చికిరి చికిరి సాంగ్ ఇండియాతోపాటు వరల్డ్‌వైడ్‌గా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. కాగా మేకర్స్ ఇక సెకండ్ సింగిల్ 'రైరై రారా' సాంగ్‌ను లాంచ్ చేయనుండగా అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు.

ఇదిలావుంటే రాంచరణ్ ఊహించని సర్‌ప్రైజ్ ఒకటి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నాడు. అయితే ఈసారి సాంగ్ గురించి కాకుండా సినిమాకు డబ్బింగ్ చెబుతున్న విషయాన్ని షేర్ చేశాడు. స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న వీడియో క్లిప్ ఒకటి షేర్ చేయగా.. డైరెక్టర్ బుచ్చిబాబు రాంచరణ్‌కు డైలాగ్స్ వివరిస్తుండటం చూడొచ్చు. ఇప్పుడీ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది ఏప్రిల్ 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మూవీలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## ట్రైలర్ బ్లాస్ట్ ఎప్పుడంటే..




ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బాలీవుడ్ చిత్రమే "ధురంధర్ 2". టాలెంటెడ్ హీరో రణ్వీర్ సింగ్ హీరోగా సారా అర్జున్ హీరోయిన్‌గా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ ఇంటెన్స్ స్పై యాక్షన్ డ్రామా పార్ట్-2పై ఎక్కడలేని అంచనాలున్నాయి. అయితే సినిమా విడుదల సమయం దగ్గరకు వస్తున్న నేపథ్యంలో ఈ సినిమా తాలూకా ట్రైలర్ కోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా ట్రైలర్‌కి ఇప్పుడు డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ని హోళీ పండుగ కానుకగా మార్చ్ 3న డిజిటల్‌గా విడుదల చేయనున్నారని బాలీవుడ్ కథనాలు చెబుతున్నాయి. దీంతో ధురంధర్-2 ఫ్యాన్స్‌కి ఇది సాలిడ్ న్యూస్ అనే చెప్పాలి. మేకర్స్ మెయిన్‌గా తెలుగులోనూ సినిమాని గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు. మరి మన దగ్గర ఎలాంటి రెస్పాన్స్‌ని ఈ సినిమా అందుకుంటుందో తెలియాలంటే మార్చ్ 19 వరకు ఆగాల్సిందే.



## నచ్చిన వ్యక్తి దొరికితేనే..

*దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతోపాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనంవంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "చాలామంది పెళ్లి గురించి అడుగుతున్నారు. దీనిపై నాది ఒకటే సమాధానం. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు అభ్యంతరం లేదు" అంటోంది త్రిష. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడింది. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను" అని త్రిష వివరించారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి.*

## ఓటీటీకి భర్తమహాశయులకు విజ్ఞప్తి



రవితేజ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రం ఓటీటీ రిలీజ్‌కు లైన్ క్లియరైంది. పండగ సీజన్‌లో వచ్చిన ఈ సినిమా.. భారీ సినిమాల పోటీ కారణంగా 'బిలో యావరేజ్' టాక్‌తో సరిపెట్టుకుంది. అయితే సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ విషయంలో చాలాకాలంనుండి సస్పెన్స్ కొనసాగుతూ వస్తుంది. తాజాగా చిత్రానికి డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5 ప్లాట్‌ఫామ్ మార్చి 13నుంచి స్ట్రీమింగ్ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. దీంతో రవితేజ అభిమానుల్లో మరోసారి ఉత్సాహం నెలకొంది. ప్రేమకథా చిత్రాలకు పేరున్న దర్శకుడు కిషోర్ తిరుమల ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో రవితేజ సంపన్న వ్యాపారవేత్త పాత్రలో కనిపించారు. వ్యాపార పనుల నిమిత్తం తరచుగా యూరప్‌కు వెళ్లే ఆయన, అక్కడ ఓ యువతితో పరిచయం పెంచుకుంటాడు. ఆ పరిచయం ప్రేమగా మారడంతో అతని వైవాహిక జీవితంలో సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయి. ఆ భావోద్వేగ సంఘర్షణలను, కుటుంబ బంధాలను, సంబంధాల విలువను దర్శకుడు వినోదాత్మకంగా మేళవించి చూపించారు. కామెడీతో పాటు ఎమోషనల్ డ్రామా కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చిత్రంలో ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లు. చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై మంచి ఆదరణ పొందుతుందని మేకర్స్ భావిస్తున్నారు.